అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023







ఎమ్మెల్యే సీతక్క పరామర్శ



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం రాయిని గూడెం గ్రామానికి చెందిన ఎలెంద్ర ఇటీవలే మరణించింది. గురువారం దశ దిన కర్మకు ఎమ్మెల్యే సీతక్క హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఖర్చు తగ్గి,దిగుబడి పెరుగుతుంది

నవతెలంగాణ-ములుగు

నేరుగా వరి నాటే విధానంతో ఖర్చు తగ్గి అధిక దిగుబడి పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్ అన్నారు. ములుగు మండలంలోని కాసిందేవి పేట్ గ్రామ శివారులోని వరి పంటలను డీఏఓ గౌస్ హైదర్ గురువారం పరిశీలించారు. నేరుగా వరి నాటే విధానంతో వరి పంట సాగు ఖర్చు తగ్గి దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. పంటకాలం కూడా తగ్గడం వల్ల ఇంకొక పంటను(పెసరు) కూడా ఎండాకాలంలో సాగు చేయవచ్చునని తెలిపారు. దీంతో రైతుకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతి నివారణకు వ్యవసాయ అధికారుల సలహా మేరకు మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంతోష్, ఏఈఓలు రవి,రైతులు పాల్గొన్నారు.

'తూర్పు బీఆర్ఎస్‌లో ఐక్యతారాగం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గం భారత రాష్ట్ర సమితిలో ఎన్నడూ లేనంతగా నేతలంతా కలిసి సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేందర్‌కు వ్యతిరేక వర్గంగా ముద్రపడ్డ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మెట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం ఆ పార్టీ శ్రేణుల్లోనే కాక నియోజకవర్గమంతా చర్చకు దారితీసింది. త్వరలో శాసనసభ ఎన్నికలు రానున్న తరుణంలో అందరూ నేతలను కలుపుకుపోయే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే నరేందర్ ఈ ఉత్సవాలను ఏర్పాటు చేసి అందరు నేతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో 'తూర్పు' నుండి ఈ నేతలంతా బీఆర్ఎస్ టికెట్‌నాశిస్తున్న విషయం విదితమే. 'తూర్పు' బీఆర్ఎస్‌లో ఈ ఐక్యతారాగం ఎప్పటి వరకు కొనసాగుతుందో మరీ..

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సీఎం కేసీఆర్ జన్మదినోత్స వేడుకలను మూడ్రోజులపాటు నిర్వహించడానికి ఏర్పాటు చేసిన తొలి కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ రూరల్ జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తదతరులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే ఉత్సవాల్లో మేయర్

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ పలు సందర్భాల్లో మేయర్‌ను స్వతహాగా పర్యటించకుండా అడ్డుకున్నారన్న విషయం విదితమే. ఈ క్రమంలో వీరిద్దరి నేతల మధ్య అంతర్గతంగానే కాకుండా బహిరంగంగానే ఈ విభేధాలు బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు మేయర్ గుండు సుధారాణి పాల్గొనడం గమనార్హం. ఇక విభేధాలు సమసినట్టేనా ? లేదా ? అన్న చర్చ మాత్రం కొనసాగుతుంది. ఈ ఇద్దరు నేతల మధ్య వున్న విభేధాలతో ఇప్పటి వరకు కార్పొరేటర్లు, అధికారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇకనైనా సయోధ్య కుదిరినట్టేనా..? లేక మళ్లీ మొదటికొస్తుందా ? అన్న సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

కొత్త కూర్పు..?

ఎమ్మెల్యే నరేందర్ ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ జయంతోత్సవ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే వ్యతిరేకవర్గంగా ముద్రపడ్డ మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రోడ్లు, భవనాల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ సైతం పాల్గొని పార్టీ వర్గాలను విస్మయానికి గురి చేశారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో గ్రూపులువారీగా విడిపోయి వున్న విషయం విదితమే. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు నేతలంతా కలిసి పాల్గొన్న కార్యక్రమం లేదనే చెప్పాలి. ఎమ్మెల్యే నరేందర్‌కు వ్యతిరేకవర్గంగా ముద్రపడ్డ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బీఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరిన విషయం విదితమే. ఎమ్మెల్యే నరేందర్‌కు, ఈ నేతలకు మధ్య పలు సందర్భాల్లో తీవ్ర విభేధాలు వ్యక్తమయ్యాయి. పార్టీ కార్యక్రమాలపై దీని ప్రభావం వుంది.

ఐక్యతారాగం కొనసాగేనా.. ?

'తూర్పు' బీఆర్ఎస్‌లో నేతల మధ్య ఐక్యతారాగం కొనసాగుతుందా ? లేదా ? అన్న చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యే నరేందర్ చాలా సందర్భాల్లో మేయర్ గుండు సుధారాణిని సొంతంగా పర్యటించకుండానే అడ్డుకున్నారు. తన నియోజకవర్గంలో మేయర్ పర్యటించినా, ఆ పర్యటనలో కార్పొరేటర్లు పాల్గొనకుండా అడ్డుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో మేయర్ సైతం తన పర్యటనల విషయంలో జాగ్రత్త వహించారు. సంయమనంగా వ్యవహరించి



వివాదాలకు కేంద్రంగా మారకుండా జాగ్రత్తపడ్డారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మెట్టు శ్రీనివాస్‌ల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. తొలుత ఎమ్మెల్యే నరేందర్‌కు మెట్టు శ్రీనివాస్ అత్యంత సన్నిహితుడిగా మెదిలారు. కాలక్రమేణా ఇద్దరి మధ్య తీవ్ర విభేధాలు రావడంతో 'మెట్టు'ను దూరంగా పెట్టారు. దీంతో మెట్టు శ్రీనివాస్ ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరంగా వున్నారు. అనంతరం 'మెట్టు' కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని సాధించుకోవడం ఎమ్మెల్యే వర్గం జీర్ణించుకోలేకపోయింది. ఈ క్రమంలో విభేధాలు మరింత ముదిరాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలను మూడ్రోజులపాటు ఎమ్మెల్యే నరేందర్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేసి విభేధాలను పక్కనపెట్టి అందరు నేతలను ఆహ్వానించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు ఎడముఖం, పెడముఖంగా వున్న నేతలంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని పార్టీశ్రేణులకు షాక్‌నిచ్చారు. ఈ ఐక్యత ఎప్పటి కొనసాగుతుందో మరీ.



ప్రభుత్వ లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలి

• రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు/జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేసే దిశగా కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు,రెండు పడక గదుల నిర్మాణాలు, పోడు భూములు, 58, 59, 76, 118 ప్రభుత్వ జీఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరిత హారం,పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జిల్లాలో వేసవి దృష్ట్యా కంటి వెలుగు శిబిరాల వద్ద చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచాలన్నారు. జిల్లాలకు కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ లబ్ధిదారుల ఫోటో వెబ్‌సైట్‌లో అప్ లోడ్ చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42 వేల 430 రెండు పడక గధుల ఇండ్ల లబ్ధిదారుల కేటాయింపు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ ఫిబ్రవరి నెలాఖరు నుంచి చేపట్టాలని, ఇందుకకు పెండింగ్ దరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సూచించారు. సరిగ్గా ఉన్న దరఖాస్తులు వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణ పంపాలని అన్నారు. వచ్చే సంవత్సరంలో అవసరమైన హరితహారం మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీఓ 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారులు పట్టాలను స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ 100శాతం పూర్తి కావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ కంటి వెలుగు కింద ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు ఎప్పటి కప్పుడు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ పై రివ్యూ నిర్వహిస్తామని, జిల్లాకు వచ్చిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల నాటికి లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఎఫ్ఓ లావణ్య, ఆర్‌డీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, జీఓ 58, 59, 76, 118 సంబంధిత దరఖాస్తులపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, డీఎఫ్ఓ కిష్ట గౌడ్, డిఆర్ఓ రమాదేవి, డిపిఓ వెంకయ్య,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, డిఎంఅండ్హెచ్ఓ అప్పయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోషం, ఈఈ హేమలత, కంటివెలుగు పిఓ పవన్ పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో అప్లికేషన్స్ పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలిపారు. మార్చి 15 వరకు పూర్తి చేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ రజిత, ఉపవైద్యాధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సుగుణకర్ రాజు, డబుల్ బెడ్ రూమ్ ఈఈ దామోదర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

• కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి

మనుస్మృతి ప్రాచీన భారత రాజ్యాంగం అంటూ ఆర్ఎస్ఎస్ మనువాదులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అధ్యక్షతన 'మనువాదం-రాజ్యాంగం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో స్కైలాబ్ బాబు పాల్గొని మాట్లాడారు. దేశంలో అన్ని రకాల సమానతలకు మూలమైన మనుస్మృతి మనువాదాన్ని మట్టిలో పాతిపెట్టాలని చట్టం ముందు అందరూ సమానులే అని ప్రకటించిన భారత రాజ్యాంగాన్ని ఐక్యంగా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దేశం వెనుకబాటుకు మనుస్మృతి ప్రధాన కారణం అన్నారు. మధ్యయుగాల కాలం



నాటి మనుస్మృతిని ఆర్ఎస్ఎస్ బీజేపీ తిరిగి ప్రాచీన రాజ్యాంగమని ప్రకటించడాన్ని ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు. మనువాదులకు మతోన్మాదులకు మనుస్మృతి రాజ్యాంగమైతే వాళ్ళు ఈ దేశంలో పౌరులు ఎలా అవుతారని విమర్శించారు. భారతీయులందరికీ భారత రాజ్యాంగమే శిరోధార్యం అన్నారు. మెజార్టీ ప్రజలకు చదువు సంపదలు దూరం చేసిన మనుస్మృతి దేశ ప్రజలందరికీ ప్రధాన శత్రువు అన్నారు. రాజ్యాంగ రక్షణకు భారతీయులందరం ఐక్యం కావాలని, మనువాదులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాజ్యాంగ హక్కుల ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు కొంత అభివృద్ధి సాధించారన్నారు. దీనిని తట్టుకోలేని ఆర్ఎస్ఎస్ మతచాందసవాదులు రాజ్యాంగానికి నష్టం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై అన్ని ప్రజా సంఘాలు, మేధావులు ప్రజలందరూ ఏకమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్‌ను కాల్చి చంపుతామన్న హమారా ప్రసాద్ మాటలు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని, హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ మహనీయుల మాసంగా ఏప్రిల్ నెల మొత్తం సాంస్కృతిక సేవా కార్యాక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ సెమినార్‌లో కేవీపీఎస్ జిల్లా నాయకులు కె రవీందర్, శ్రీధర్, మల్లేష్, సదానందం, శ్రీనివాస్ సారయ్య, రాజు, రామచందర్, ఓదన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ మహా నగరానికి

క్రికెట్ స్టేడియం

• రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ మహానగరానికి క్రికెట్ స్టేడియంను కేసిఆర్ చొరవతో ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో కేసీఆర్ క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నేడు కేసీఆర్ బర్త్ డే సందర్భంగా చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కాకతీయ క్రికెట్ అసోసియేషన్, బీఆర్ఎస్వీ సంయుక్తంగా నాలుగు సంవత్సరాలుగా కేసిఆర్ క్రికెట్ టోర్నీని ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించే ఈ మహత్తరమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. వరంగల్ మహా నగరానికి అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, అరూరి రమేష్, ఎంపీ పసునూరి దయాకర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి కృషి చేస్తామన్నారు. ఇంతకుముందే జక్కలదిలో క్రికెట్ స్టేడియం వచ్చేదని, అనివార్య కారణాలవల్ల అది ఆగిపోయిందన్నారు. అయినా వరంగల్ కు స్టేడియం తప్పకుండా సాధించి తీరుతామని అన్నారు. 200 ఉన్న గురుకుల పాఠశాలలు నేడు వెయ్యికి పైగా ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ధాన్యాగారమైందన్నారు. రూ.200 పెన్షన్ ఉన్న వద్దులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు రూ.2016, రూ.3016 ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 40 సంవత్సరాల క్రితం తాను కూడా క్రికెట్ ఆడానని గుర్తు చేశారు. చీఫ్ విప్ దాస్యం మాట్లాడుతూ కేసీఆర్ బర్త్డే సందర్భంగా క్రికెట్ టోర్నీలో నగరంలోని అన్ని డివిజన్ నుంచి మూడు టీంలను తీసుకున్నట్టు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలు మంత్రులతో ఒక టీం, పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఒక టీం ఆదివారం రోజు ప్రత్యేకంగా క్రికెట్ ఆడనున్నారని తెలిపారు. విన్నర్‌కు రూ.75,000, రన్నర్‌కు రూ.40,000 అందజేస్తారని తెలిపారు. గెలుపొందిన వారికి కేటీఆర్ చేతుల మీదుగా ట్రోఫీ అందించనున్నట్టు తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడా ఛైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజు, గ్రంథాలయ ఛైర్మన్ అజీత్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, నెక్కొండ కవితా కిషన్ , సోదా కిరణ్, ఫరూక్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్వీ నాయకులు బైరపాక ప్రశాంత్, బీఆర్ఎస్వి జాక్ ఛైర్మన్ వీరేందర్, ఆర్ట్స్ కాలేజ్ ఆఫ్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, సుగుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల దయాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ల శివరాత్రి ఉత్సవాలకు సహకరిస్తాం

• భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 18న కోటగుళ్లలో నిర్వహించనున్న శివరాత్రి మహోత్సవానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, అర్చకులు ముసునూరు నరేష్, బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహా రావు, గణపురం సొసైటీ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కూలీలకు బోనస్ చెల్లించాలి

• సీపీఐ(ఎం(రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తునికాకు కూలీలకు పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో రవికుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి నేటికీ తునికాకు బోనస్ చెల్లించలేదని, ఇది ఫారెస్ట్ అధికారుల అకౌంట్‌లో కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని అన్నారు. గిరిజనులు పనులు లేక ఇబ్బందులు పడుతుంటే నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పోడు భూములకు రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలు హక్కు పత్రాలు కల్పిస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. వాస్తవంగా అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం కాస్తు కబ్జాలో ఉన్న గిరిజనులకు మూడు తరాలుగా ఉన్న ఇతర పేదలకు



హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. వలస ఆదివాసీలు కూడా 2005 కంటే ముందు కొంతమందికి హక్కు పత్రాలు ఇచ్చారని, వారిని పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పదివేల దరఖాస్తులు పెట్టుకున్నారని సర్వేలో రెవెన్యూ భూమి అని వెళ్లడైనట్లు పేర్కొన్నారు. దాదాపు జిల్లాలో 40 వేలకు పైగా ఎకరాలకు రెవెన్యూ భూముల్లో కాస్తుల ఉండి దరఖాస్తు చేసుకుంటే రిజెక్ట్ అయ్యాయన్నారు. ఈ భూముల కాస్తులో ఉన్న వారికి రెవెన్యూ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్ ఎండీ అంజాద్ పాషా, జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్, ఎండి గఫూర్ పాషా, కొప్పుల రఘుపతి, పొదిల్ల చిట్టిబాబు, దుగ్గి చిరంజీవి, గుంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వాజేడు : తునికాకు సేకరణ బోనస్ బకాయిలు జనవరి నుండి ఫిబ్రవరి నెలాఖరులోగా చెల్లిస్తామన్న అటవీ శాఖ రాష్ట్ర ప్రధాన అధికారి సీసీఎఫ్ డోబ్రీయల్ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. వాజేడు మండలంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కమిటీ అత్యవసర సమావేశంలో జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య మాట్లాడారు. 2016 నుండి నేటి వరకు బకాయిలు చెల్లించలేదని వాపోయారు. బోనస్ బకాయిలు చెల్లింపులు చేయుంటే జిల్లా వ్యాప్తంగా ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు గొంది రాజేష్, జెజ్జరి దామోదర్, పునేమ్ నగేష్, చిరంజీవి, బచ్చల కష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

వీఓఏల సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు మండలం జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద గురువారం వీవివోఏల మండల అధ్యక్షురాలు రమణి అధ్యక్షతన నిర్వహించిన మండల వీవోఏల సమావేశంలో సీతక్క పాల్గొని మాట్లాడారు. వీవోఎల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వివోఏల జిల్లా అధ్యక్షురాలు శెట్టి మంజుల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు మండల దీక్షిత యూనియన్ వివోఎలా మండల అధ్యక్షురాలుగా ర్యాకల శారద, ప్రధాన కార్యదర్శిగా మురాల రజిత, కోశాధికారిగా జగ్గాని భారతి, సహాయ కార్యదర్శిగా షమీమా, ఉపాధ్యక్షురాలుగా చందా శారదను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు మాధవి, నళిని, జయ, శారద, సునీత, రజిత, శ్రీను, రవి, కవిత, మానస, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలి

• ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని, వికలాంగుల పెన్షన్‌ను ధరల పెరుగుదలకు అనుగుణంగా రూ.10 వేలకు పెంచాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎన్పీఆర్డీ హన్మకొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎం అడివయ్య పాల్గొని మాట్లాడారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులను అవమాన పరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2014లో జివో 17ను విడుదల చేసి ఇప్పుడు ఎందుకు అమలు చేస్తున్నారని అన్నారు. జీఓ-17 అమలు చేయడం వల్ల వికలాంగుల పెన్షన్ల రద్దుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు.



2011లో 300 రూపాయలు పెన్షన్ పెంచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు పెంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం గాలికొదిలేశాయని అన్నారు. ఖాళీ స్థలం ఉన్న వికలాంగులకు ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం వికలంగులకు కేటాయించాలని కోరారు. దరఖాస్తు చేసిన వారికి పరికరాలు రుణాలు వివాహ ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో సైతం వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై ఫిబ్రవరి 26న జిల్లా సదస్సు వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలు, 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పై ఫిబ్రవరి 26న ఏకశిలా పార్క్ అవరనలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. జిల్లా సదస్సులో వికలాంగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్‌పీఆర్‌డీ నాయకులు ఎం చుక్కయ్య, బి యాకయ్య, బి భాస్కర్, ఉగేందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆటో స్టార్టర్లను తొలగించాలి

ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్



నవతెలంగాణ -తాడ్వాయి

రైతులకు 24 గంటలపాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసిన ఫలితం పూర్తిగా దక్కాలంటే, ఆటో స్టార్టర్లు 100కు 100% తొలగించాలని, ఆన్ ఆఫ్ స్టార్టర్లు, ప్రతి అగ్రికల్చరల్ రైతు బోరు మోటర్‌కు కెపాసిటర్లను బిగించుకొని, ఉపయోగించుకోవాలని తాడ్వాయి మండల ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్ రైతులను కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మొదట్లో పుష్కలంగా నీళ్లు పోసే బోర్లు పంట కొచ్చే నాటికి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోయే పరిస్థితి వస్తుం దన్నారు. కరెంట్ అందుబాటులో ఉన్న భూగర్భంలో నీరు లేక రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రైతులు ఆన్ ఆఫ్ స్టార్టర్ ను వాడుకో వాలన్నారు. రూ.1500 కోట్లు ఖర్చుపెట్టి విద్యుత్ కొన్న, రైతులు నిరం తరంగా అనవసర విద్యుత్ ఆటో స్టార్టర్లు వాడటం వల్ల ఒకవైపు నీరు, మరోవైపు విద్యుత్తు వృథాగా ఖర్చు అవుతుందని ఆవేదన చెందారు. అవసరం లేకున్నా నిరంతరం నీటి వినియోగం జరిగితే మార్చిలో నీటి నిల్వలు తగ్గి పంటలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. రైతులందరూ గమనించి, ఆటో స్టార్టర్ లను తీసేసి, మామూలు ఆన్ ఆఫ్ స్టార్టర్లను, అగ్రికల్చర్ రైతులు బోరు మోటర్ కు కెపాసిటర్లు బిగించుకోవాలని అన్నారు.

పలిమెలలో మెగా జాబ్ మేళా...



నవతెలంగాణ-మహదేవపూర్

ఎటుర్‌నాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో పలిమెల మండలంలో గురువారం గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు రైతు వేదికలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4 ప్రైవేట్ కంపెనీలు వివిధ ఉపాధి రంగాల్లో ఉద్యోగ అవకా శాలు కల్పించేందుకు పాల్గొన్నాయి. పలిమెల మండలంలోని పలు గ్రామాల నుండి101 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 88మందికి వివిధ కంపెనీలలో ఎంపికయ్యారు. వారికి వేతనం నెలకు 10వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అర్హతను బట్టి సంబంధిత కంపెనీ వారు నిర్ణయించనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం ఐటీడీఏ ఏపీఓ(జీఎల్) జే వసంతరావు , ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, జేడియం కొండలరావు, ఎంపీఓ కోసం బుచ్చక్క సర్పంచ్ పుష్పలత, దమ్మూరు సర్పంచ్ మడే సత్యనారాయణ, పలిమెల ఏపీఎం, సీసీలు జేఆర్పీలు, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం


నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

2

జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023





సెలూన్ షాపు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో సెల్యున్ షాపును గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సర్పంచ్ జనగామ స్వరూప బాపు ప్రారంభించారు. కస్టర్లకు అందుబాటులో ఉంటూ సేవాలందించాలని ఈ సందర్భంగా సెలూన్ షాపు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పాక్షికంగా గడ్డివాము దగ్ధం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న వరిగడ్డి వాములు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని భూపాలపల్లి నుండి ఫైర్ ఇంజన్ ని రప్పించి మంటలు ఆర్పారు.



17-19 వరకు కాళేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- దుస్తులు మార్చుకునే గదులు లేక ఇక్కట్లు !

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ఈనెల 17 నుండి 19 వరకు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వచ్చే భక్తుల కోసం 60 వేల లడ్డు ప్రసాదాలు తయారు చేస్తున్నామని ఈవో ఎస్ మహేష్ తెలిపారు. గత శివరాత్రి సందర్భంగా 45 వేల2 ప్రసాదాలు తయారు చేయగా ఈసారి అదనంగా 15వేల లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు మంచిర్యాల డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. మంచిర్యాల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్ లు నడుపుతున్నట్లు తెలిపారు. మంచిర్యాల నుండి వెళ్లేవారికి పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40, .మంచిర్యాల నుండి కాళేశ్వరానికి పెద్దవారికి రూ.120,పిల్లలకు రూ.60, శ్రీరాంపూర్ నుండి వెళ్లే పెద్దవారికి రూ.60,పిల్లలకు రూ.30 చెన్నూర్ నుండి పెద్దవారికి రూ.70, పిల్లలకు రూ.40 టికెట్ ధరలు నిర్ణయించినట్టు తెలిపారు. కాగా భక్తులు స్నానం చేసి గోదావరి వద్ద బట్టలు మార్చుకోవడానికిదేవస్థానం వారు తాత్కాలిక గదులు నిర్మించలేదు. దీంతో ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన తాత్కాలిక గదుల వద్ద రూ.10 ఇచ్చి మహిళలు



దుస్తులు మార్చుకుంటున్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగానైనా దుస్తులు మార్చుకోవడానికి గదులు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా లక్ష మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసినప్పటికీ అందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగడంలేదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. గోదావరి వద్ద స్నా ఘట్టాలు, బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు పనులు జరుగుతున్నా, పార్కింగ్ స్థలాలు దేవాలయంలో రంగుల పనులు జరుగుతున్నాయని అధికారులు చెబుతుఅన్న శివరాత్రి రోజు వరకు పనులు పూర్తయ్యే అవకాశాలు కలనిపించడం లేదు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు ప్రజాప్రతినిధులు మహాశివరాత్రి లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

- హాథ్ సే హాథ్ జోడో యాత్రలో గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం హాథ్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా బుధవారం మండలంలోని చైన్‌పాక, అందుకు తండా, ఒంటిపతండా, వెంచరామి, కురుమపల్లి, గ్రామాల్లో పర్యటించి



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో విఫలమైన బీజేపీ ప్రభుత్వం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిన రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. పలు గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి యాత్రను చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. వెంచరామి గ్రామంలో జీఎస్సార్ పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సత్యనారాయణ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఆశా వర్కర్లు ప్రతి రోజూ పలు సమస్యలతో సతమతమవుతున్నారని, నెలల తరబడి పెండింగ్‌లో వేతనాలు రాకున్నా అనేక, ఇబ్బందులు పడుతూనే విధులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ పథకాల పేరిట వీరికి అనేక పనులు అప్పగిస్తున్నారని తెలిపారు. న్యాయమైన వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి నాయకులు చిలుకల రాయకొమురు, కాసం రాజిరెడ్డి, దబ్బెట అనిల్ తదితరులు పాల్గొన్నారు

మిర్చి పంటలపై రైతుల క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, గాదంపల్లి, కిషన్ రావుపల్లి, అడ్వాలపల్లి గ్రామాల మిర్చి రైతులు క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో కొత్తగూడంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రదర్శనకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ అధికారులు మిరప పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప



మొండయ్య, సర్పంచ్ రాజు నాయక్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ... టెన్త్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహదేవపూర్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాల, కాళేశ్వరంలోని కస్తూర్బా హాస్టల్‌లో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముందుగా పరీక్ష పేపర్లను ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లోఎలాంటి భయం లేకుండా అవగాహన కోసం ఈ పరీక్ష నిర్వహించిన



ఎస్ఎఫ్ఐ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కుమ్మరి రాజు, నాయకులు సంతోష్ పాల్గొన్నారు



మహిళ చెస్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర క్రీడాశాఖ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మహిళలకు జిల్లాస్థాయి చెస్ పోటీలు గురువారం జిల్లా సంక్షేమం భవన్‌లో ప్రారంభించారు. ములుగు జిల్లాలో ఆసక్తి కలిగిన మహిళ చెస్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. దాదాపు 60మంది వరకు పాల్గొనగా వాజేడు జడ్పీహెచ్ఎస్ పిఈటి టి రాజ్యలక్ష్మి విన్నర్‌గా నిలిచారు. డిస్టిక్ ఎస్సీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి భాగ్యలక్ష్మి రన్నర్‌గా నిలిచారు. కేవీటీ స్కూల్ డి పల్లవి మూడో స్థానంలో నిలిచారు. వారిని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నేడు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా అధికారి పివిఆర్ చారి, స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ కె శంజై, జడ్జిగాలుగా వ్యవహరించారు. టీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, సంజీవయ్య, ఎం నాగేశ్వరరావు, లావణ్య, కోచ్ కుమారస్వామి, సురేందర్ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో గురువారం పెద్దపల్లి, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిణి ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళా పోస్టర్ బీఆర్ఎస్ మండల నాయకులు ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు,సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, అధికారప్రతినిధి బండి రాజయ్య, నాయకులు కోట రవి గౌడ్, వాల యాదగిరిరావు,వ ుధుసూదన్ రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవర్నేని రాజేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా, రాజేశ్వరరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు గుమ్మడి రవి, పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ- ఏటూరు నాగారం ఐటిడిఏ

రానున్న ఎస్ఎస్సి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటిడిఏ పీఓ అంకిత్, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచములు తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలకు ఐటీడీఏ ద్వారా ఎస్ఎస్సి విద్యార్థులకు స్పెషల్ విద్యా కిట్ల పంపిణీ ప్రారంభించారు. అందులో భాగంగా ఆకులవారి గణపురం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు విద్యకిట్ల పంపిణీ జరిగింది. కాగా పాఠశాల వార్డెన్ శ్రీలత విద్యార్థులకు స్పెషల్ కిట్లను పంపిణీ చేసి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించేందుకు విద్యార్థులు ప్రతినిత్యం చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న : శైలజ

నవతెలంగాణ-కాటారం

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని మంథని మున్సిపల్ చైర్మన్ శైలజ అన్నారు. గురువారం పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐటీఐ , జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం నిర్వ హించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట జనార్ధన్, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు భుపెల్లి రాజు, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జి వంగల రాజేంద్ర చారి, నియోజక వర్గ మహిళ ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి, సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటస్వామి, పార్టీ ఉపాధ్యక్షులు సదువలి నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు అవసరమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సభ సాధారణ సమావేశం జరిగింది. గ్రామాభివృద్ధికి,గ్రామంలోని సమస్యలు గుర్తించి వార్షిక ప్రణాళిక తయారుచసేందుకు గ్రామ సభ నిర్వహించినట్టు గ్రామ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చేస్తున్నామని, ఆడవుల్లోనికోతులు ఊర్లోకి రాకుండా చూడాల్సిన బాధ్యత ఫారెస్ట్ వాళ్లదేనని అన్నారు. ఉపాధిహామీ కూలీలకు డబ్బుల చెల్లింపు, విద్యుత్ లైన్ల సమస్యలు పరిష్కారానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అంగన్వాడీల నిర్వహణ సమస్యపరిష్కరించడానికి ప్రయత్నిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య మాట్లాడుతూ.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కృషి అభినందనీయమన్నారు. ఎస్ సి కాలనీ మారమ్మ గుడి నుండి వాటర్ ప్లాంట్ మెయిన్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, వార్డు సభ్యులు మెరుగు స్వప్న, భీముని వెంకటస్వామి,సలెహ బేగం,పోత రామకృష్ణ,సిరంగి రవీందర్,పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు గోతూరి స్వరాజ్య లక్ష్మీసీనియర్ నాయకులు కారెంగుల బాపురావు,శీలం లక్ష్మణ్,అంగన్వాడీలు, ఆశావర్కర్లు, వివిధ శాఖల అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆకలి తీర్చే అక్షయ పాత్రలా పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆకలి తీర్చే అక్షయ పాత్రలా పుట్ట లింగమ్మ ట్రస్టు సేవలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్ట్ సౌజన్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని పరిశీలించి మాటాడారు. ఉచిత భోజనం వేడుకలా ప్రారంభమై, నిరంతర కొనసాగుతు పిల్లల ప్రేమానురాగాలను పొందడం జరుగుతుందన్నారు. ఒకనాడు కాలే కడుపుల్ని చల్లార్చే భగవంతుడు ఎక్కడా? అని కళాశాల విద్యార్థులు ఎదురుచూశారని, నేడు విద్యార్థుల మదిలో చెరగని మధుర జ్ఞాపకంగా తల్లీ లింగమ్మ చేతి రుచులతో అందరికీ అమ్మ ను దర్శింపచేయడానికే ఉచిత మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని,నమ్మిన వ్యక్తిగా తన వంతుగా సాయం అందిస్తున్నాడని అన్నారు. పరీక్షల ప్రిపరేషన్ సమయంలో ఆకలి చదు



వుకు అడ్డురావద్దనే, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు. ఆరోగ్యం సరిగ్గా లేక చదువు మానేసిన వారున్నారని,విద్యార్థుల చదువు సాఫీగా కొనసాగడానికి అన్నదానం ఉపయోగపడుతుందన్నారు. పుట్ట మధు, విద్యార్థుల పక్షపాతిగా అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఏసీఏస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, నాయకులు కోట రవి, బండి రాజయ్య, యాదగిరిరావు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- ఎంసీపీసీ చైర్మెన్ సతీష్ కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం

బాలల సంరక్షణ అందరి బాధ్యత అని వారి హక్కుల సంరక్షణకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఎంపీపీ, ఎంసీపీసీ చైర్మెన్ చెరుకూరి సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీఓ బాబు అధ్యక్షతన బాలల సంరక్షణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణ కమిటీని ఎంపిక చేశారు.ఎంపీపీసీ అధ్యక్షులుగా ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల హక్కుల ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులందరిపై ఉందని అన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు వంటి బాలల హక్కుల ఉల్లంఘనలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం శిరీష మాట్లాడుతూ దేశం లోనే వినూత్నంగా తెలంగాణ రాష్ట్రం లో బాల రక్షా భవన్ వ్యవస్థను 2019 నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బాలలకు సంబంధించిన అన్ని రకాల సేవలు ఒకే గొడుగు కింద అందేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని లైన్ డిపార్ట్మెంట్ ల అధికారుల సహకారం అవసరమని అన్నారు. మండల బాలల పరిరక్షణ కమిటీ ప్రతీ రెండు నెలలకి ఒకసారి సమావేశం కావాల్సి ఉంటుందని తెలిపారు.



జిల్లా బాలల పరిరక్షణ విభాగము ప్రొటెక్షన్ అధికారి హరికష్ణ పరిరక్షణ కమిటీ యొక్క విధులు, నిర్వర్తించాల్సిన భాధ్యతలు, ఉత్తమ బాలల పరిరక్షణ కమిటీ పాటించాల్సిన సూచికలను గురించి వివరించారు. అనంతరం బాల్యవివాహాల నిషేధ చట్టం - 2006 అక్రమ దత్తత నిషేధం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ హనుమంతరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పవతి, సర్పంచ్ కొర్స నర్సింహమూర్తి, ఎంపీటీసీలు రాజ కుమారి, సుదర్శన్, జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ నూతన కమిటీ

చైర్మన్‌గా ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, కార్యదర్శిగా ఎంపీడీఓ బాబు, కన్వీనర్‌గా సీడీపీఓ శిరీష, సభ్యులుగా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, వీసీపీసీ చైర్మన్లుగా నరసింహమూర్తి, యామిలి, చైల్డ్ లైన్ ప్రతినిధులుగా సుదర్శన్, జయసుధ, ప్రతినిధిలుగా రాజు, మెడికల్ ఆఫీసర్ శ్రేష్ట, ఎస్సై తిరుపతి రావు, వినోదను ప్రకటించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే విద్యాభివద్ధి సాధ్యం

- జిల్లా విద్య క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్థానికులు, ప్రజలు, పేరెంట్స్, దాతలు తదితరుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్యాభివృద్ధి సాధ్యమని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్నవరం పంచాయతీ దుంపల్లిగూడెం ఎంపీఎస, జెడ్‌పిహెచ్ ఎస్ పాఠశాలల స్కూల్ డే కార్యక్రమం ఎస్ఎంసి చైర్మన్ భుక్యా వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడారు. మన ఊరు మనబడిలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. 15 సంవత్సరాలుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్న బొబ్బ విజయరెడ్డి, బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని మరిన్ని పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధికి పాటుపడాలని అభ్యర్థించారు. దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇందుకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ్ రెడ్డి మాట్లాడారు. తాను పుట్టి పెరిగిన దుంపల గూడెం గ్రామానికి భవిష్యత్తులో ఎంతో చేయాల్సి ఉందని అన్నారు. ఇందుకు తనవంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. ప్రధానోపాధ్యాయులు రేగా కాంతారావు, సర్పంచ్ భూక్య వాణి రాజు నాయక్, రాంనగర్ సర్పంచ్ భూక్య మోహన్ రాథోడ్, వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ డైరెక్టర్ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దుగ్గినేని తిరుపతమ్మ రమణ, ఐటీడీఏ ఏఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు బిళ్ళ రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం ధర్మ రావు పేట ఉన్నత పాఠశాల లో చదివే విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులు టీషర్ట్స్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో చెల్పూర్ తేజ స్కూల్ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా విద్యార్థులకు పాదరక్షలు మెడిసిన్ చదివే విద్యార్థికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుహాసిని, బాపు, వీరన్న, చందు, శివశంకర్ పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు బహూకరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న 60 మంది విద్యార్థులకు కోరమండల్ మన గ్రోమోర్ వరంగల్ శాఖ వారు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. వరంగల్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ రావు, ఏరియా మేనేజర్ నాగరాజులు గ్రామ సర్పంచ్ ఇల్లందుల కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల ను అందజేశారు. వీరి వితరణ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాత పల్లె రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, స్వరూప, రాజేందర్, అనిల్, వేణుగోపాల్, విజయశ్రీ, సిరాజ్, శంకర్, ఉమా, శ్రీనివాస్ ,యాదగిరి పాల్గొన్నారు.

నంది వాహనం బహూకరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన తన్నీరు శేషు బాబు రాజు - పద్మావతీ దేవి కుటుంబ సభ్యులు గురువారం సుమారు రూ.2 లక్షల విలువైన నంది వాహనం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు



ప్రతిభ చాటేందుకు క్రీడా పోటీలు : జెడ్పీటీసీ

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజన్సీ యువకులు ప్రతిభను చాటుకునేందుకు మండలస్థాయి క్రీడా పోటీలు ఉపయోగపడతాయని జడ్పీటీసీ పాయం రమణ తెలిపారు. గురువారం కాఫడ్ క్రీడా మైదానంలో కేవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహణా చైర్మన్ పసుల సూర్యనారాయణ, వైస్ చైర్మన్ పర్షిక సతీష్, సిద్ధిబోయిన భుజంగరావు, టింగ బుచ్చయ్య, గొంది హనుమంతు, తుర్స చంటి గొంది కామేష్, తుర్స కష్ణబాబు, కంతి నేత్రానందు తాటి రాంబాబు,లోడిగ నరసింహారావు, యర్రం రాధాకృష్ణ, పెండకట్ల రమేష్, మడత సతీష్, కుర్సం శంకర్, గోంది బాలు, తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు ప్లాట్లు కేటాయింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన ఎస్సీ కాలనీ నిర్వాసితులకు రెండవ విడతలో పీడీఎఫ్ జాబితా ఆధారంగా భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్ గురువారం ఆర్అండ్ఆర్ ప్లాట్లను కేటాయించారు. పీడీఎఫ్ జాబితాలోని లబ్దిదారలకు డ్రా పద్ధతిన మనిషికి రెండు గుంటల చొప్పున ప్లాట్ (ఇంటి స్థలం) కేటాయించి, రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. త్వరలోనే జాబితా ప్రకారం అర్హులైన ప్రతి నిర్వాసితు డికి డ్రాప్ పద్ధతి ప్లాట్ ఇస్తారన్నారు. ఎవరు ఆందోళన చెంద వద్దని నిర్వాసితులకు ఆర్డీఓ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్లరావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరితా,సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, తాడిచర్ల, కాపురం భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేశ్, ఏఎమ్మార్ పీఆర్ఓ మల్లేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.




కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

కార్యకర్తలకు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల పాముకాటుతో ప్రమాదవశాత్తు చనిపోయిన తాళ్ల శ్రీమతి అనే బీఆర్ఎస మహిళ కార్యకర్త చనిపోగా ఆమె కుటుంబాన్ని గురువారం చైర్మన్ పరామార్శించారు. పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కెటిఆర్ ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి : ఏడీఈ

నవతెలంగాణ-పర్వతగిరి

నిరంతర విద్యుత్ సరఫరాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయమునకు అందిస్తున్న విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని పర్వతగిరి ఏ డి ఈ చంద్రమౌళి తెలిపారు. విద్యుత్ అవసరాల కొరకు యూనిట్ ధర రూపాయలు 10 నుండి 14 వరకు ఖర్చుపెట్టి విద్యుత్ కొనడం వలన నెలకు సరాసరి 1500 కోట్ల వరకు విద్యుత్ సంస్థ వెచ్చించి రైతులకు అందిస్తున్న క్రమంలో వధా కాకుండా నిరంతరముగా అనవసర విద్యుత్ ఆటో స్టార్టర్లు వాడుట వలన ఒకవైపు నీరు మరొకవైపు విద్యుత్ వధాగా ఖర్చు అవుతున్నదన్నారు.తద్వారా రైతులు ఆటో స్టాటర్లు తీసివేసి మామూలు ఆన్ ఆఫ్ స్టార్టర్స్ వాడుకోగలరని తెలిపారు. రైతులు వెంటనే ఆటో స్టార్టర్లలను తొలగించి కెపాసిటర్ ద్వారా ఆన్,ఆఫ్ స్టార్టర్ లను వాడుకుని సంస్థకు సహకరించ గలరని కోరారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని బూరుగుమల్ల గ్రామంలో గురువారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఏడుదొడ్ల ఇందిర,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు సోమేశ్వరరావు,ఏకాంతం,జితేందర్ రెడ్డి,దుర్గారావు,జంగిలి బాబు,బిక్షపతి గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన నగర సీపీ

నవతెలంగాణ-కాజీపేట

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాజీపేట మండలం మడికొండ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏర్పాట్లను గురువారం నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పరిశీలించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మెట్టుగుట్ట దేవాలయ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు, రాత్రి వేళలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా భారీకేట్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శేషు భారతి , చైర్మెన్ దువ్వ నవీన్, డీసీపీ ఎంఎ బారి, ఏసీపీ రఘు చందర్, మడికొండ సిఐ వేణు, ఎస్సైలు నరసింగరావు, దివ్య, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్,ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, బుర్ర సంధ్యరాని, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, ఒర్సు రాజు, పెద్ది ప్రభాకర్ అర్చకులు రాగిచెడు అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో తొలగించిన శానిటేషన్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

ఏఐకెఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి ఎం చుక్కయ్య

నవతెలంగాణ-హన్మకొండ



జిల్లా కోర్టులో పనిచేసే పదకొండు మంది శానిటేషన్ కార్మికులను అక్రమంగా తొలగించిన కాంట్రాక్టర్ను వెంటనే శిక్షించాలని దళితులను తొలగించిన ఆ కాంట్రాక్టర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య డిమాండ్ చేశారు. గురువారం ఏకశిలా పార్కు వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని సందర్శించి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి పనిచేస్తున్న కార్మికులకు 2020-21 సంవత్సరంలో పిఎఫ్, ఈఎస్ఐ కట్టకుండా కాంట్రాక్టర్ మోసం చేశాడు. పీఎఫ్ డబ్బులు అడిగినందుకు పాతవారైనటువంటి 11 మంది కార్మికులను అక్రమంగా తొలగించారు. కేవలం ఐదు వేల రూపాయలకే పని చేస్తున్న కార్మికులను. పీఎఫ్ డబ్బులు అడిగినందుకు మీరు పని చేయడం లేదని తొలగించి కొత్తవారిని పనిలో పెట్టుకొని చేయిస్తున్నారని అన్నారు. శానిటేషన్ వర్కర్లుగా కూడా దళితులు పనికి రాకుండా కనీస అవసరాలు తీర్చుకోవడానికైనా పని దొరకని విధంగా ఈరోజు ఈ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని. అసలు కాంట్రాక్టు వ్యవస్థనే రద్దుచేసి అన్ని పర్మినెంట్ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ వాగ్దానాలన్నింటినీ మరిచికార్మికులతో ఆటలాడుకుంటుందని ఇప్పటికైనాప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. కార్మికుల బకాయిలను చెల్లించి. వారిని పనిలోకి తీసుకోవాలి. లేనిచో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు సురేందర్, మేకల రజిత, సరూప, వినోద, పద్మ, సుకన్య, పుష్పలత దీక్షలో పాల్గొనగా సిఐటియు జిల్లా నాయకులు యాస బాబు, మున్సిపల్ జేఏసీ అధ్యక్షులు ఎం.ధర్మరాజు, ఏ.ఎల్లస్వామి, మున్నంగి రఘు, బొచ్చు సాయిరాం దీక్షా శిబిరాన్ని సందర్శించారు.

క్రికెట్ టీం సభ్యులకు టీ షర్టులు పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ లో ఆడుతున్న పర్వతగిరి టీం సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల మధు ఆధ్వర్యం లో గురువారం పర్వతగిరి మండల వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా టీంసభ్యులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ రాజు, ముదురుకోల రాజు, టీం కెప్టెన్ బోట్ల దీపక్ నయన్,సభ్యులుమునిగే శ్రీకాంత్, అనిల్, మధు ,దినేష్, రమేష్, కుమార్, ప్రశాంత్, నిశాంత్, సన్నీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చెందిన పల్లెబోయిన మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. గురువారం బాధిత కుటుంబాన్ని బిజెపి అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమెవెంట నాయకులు తాటికొండ రవికిరణ్, సాగర్, సాంబయ్య, కరుణాకర్, స్రవంతి, సంతోష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ప్రతీ గ్రామంలో అభివృద్ధి

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీలు, కమ్యూనిటీ హాలులు,సీసీ రోడ్లు, అంగన్వాడీలు, సీసీ రోడ్లు, నర్సరీలు, డంపింగ్ యార్డ్ల, పార్కుల నిర్మాణం మొదలగు ప్రతి అభివద్ధి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ నిధులతోనే జరుగుతున్నాయని వాటిని బిఆర్ఎస్ ప్రభుత్వం మేము చేస్తున్నామని చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని బిజెపి పరకాల ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి మండిపడ్డారు.భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో బాగంగా గురువారం చౌళ్లపెల్లి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ కి శక్తి కేంద్ర ఇంచార్జ్ ఎదులాపురం శ్రావణ్ అధ్యక్షత వహించగా నియోజకవర్గ ఇంచార్జి విజయచందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసిరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు వెల్దే సదానందం, కార్యదర్శి పూజారి రవి, చౌళ్ళపల్లి మాజీ సర్పంచ్ కుక్కముడి శ్రీనివాస్,బిజెపి చౌళ్ళపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు యాద కుమారస్వామి,మోరె రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.క

హనుమకొండ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ



హనుమకొండ ఆర్టిసి బస్ స్టాండ్ విస్తరణ, ఆధునికరణ కోసం చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.సి సజ్జనార్ తో కలిసి బస్ స్టాండ్ అభివద్ధి, సుందరీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ పరిసరాలలో కలియతిరుగుతూ ప్రయాణికులతో ఆర్.టి.సి అందిస్తున్న సేవల గురించి తెలుసుకుంటూ అనంతరం చేపట్టాల్సిన అభివద్ధి పనులను సజ్జనార్ దష్టికి చీఫ్ విప్ తీసుకెళ్లారు. 13 ఎకరాల్లో ఉన్న హనుమకొండ బస్ స్టాండ్ నుండి వివిధ డిపోలు చెందిన 1600 ల బస్సులు ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేరవేస్తూ ప్రజా రవాణాలో అత్యంత ముఖ్య పాత్రను పోషిస్తున్నాయని చీఫ్‌విప్ అన్నారు. దాదాపు 45 ఏండ్ల క్రితం నిర్మించబడ్డ హనుమకొండ బస్ స్టాండ్ ను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికరించాల్సిన అవసరం ఉందని తప్పకుండా ఆర్.టి.సి అభివద్ధిపై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,సంబంధిత మంత్రి అజయ్ కుమార్ అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సంస్థ ఎండి సజ్జనార్ ల చొరవతో హనుమకొండ ఆర్టిసి బస్ స్టాండు ను చాలా సుందరంగా తీర్చిదిద్దుతామని వినయ్ భాస్కర్ అన్నారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్,ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజా రవాణాకు ప్రాణం లాంటి ఆర్టిసి పరిరక్షణ మనందరి బాధ్యతాయని, సంస్థ అభివద్ధికి వినూత్నమైన విధానాలతో ముందుకు సాగుతూ సంస్థ అభివద్ధికి ఉద్యోగులు కషి చేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని పలు ముఖ్య బస్ స్టాండ్లను ఇప్పటికే గొప్పగా తీర్చిదిద్దడం జరిగిందని అలాగే హనుమకొండ బస్ స్టాండ్ విస్తరణ, అభివద్ధి గొప్పగా చేపడుతామని అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సజ్జనార్ ఆర్టిసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య,రీజనల్ మేనేజర్ శ్రీలత,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలు వేసుకున్న గుడిసెలకు జి.ఓ నెంబర్ 58 ప్రకారం పట్టాలివ్వాలి

ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు వినతి పత్రం

సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గురువారం రోజున హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరు రమేష్ నివాసంలో ఎమ్మెల్యే కి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ప్రతినిధి బందం పెదాలు వేసుకున్న గుడిసెలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి మాట్లాడుతూ జిల్లా లో 12 కేంద్రాలలో సుమారు 8500 మంది ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి జి.ఓ నుంబర్ 58 ప్రకారం పట్టాలిచ్చి, పక్క గహా లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూములలో రియల్ ఎస్టేట్ దారులు కబ్జాలకు చేస్తుంటే వాటిని రక్షించి పేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. నిలువ నీడలేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను రక్షించి ఆదుకోవాలని ఎమ్మెల్యే ని కోరారు. ఈ భూపోరాటాల సందర్భంగా నాయకులూ, గుడిసెవాసులపై పెడుతున్న కేసులను ఎత్తివేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ భూములను రక్షించి, పోరాటాలు చేసి 30 వేల మంది కుటుంబాలకు పట్టాలిప్పించినా చరిత్ర సిపిఎం పార్టీ దని పేరుమోసిన హయగ్రీవాచారి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వెలికి తీసి, సుప్రీం కోర్టు వరకు పోరాడి సాధించి ప్రభుత్వానికి అప్పచెప్పిన చరిత్ర సిపిఎం పార్టీ దని అన్నారు కేంద్రాలలో వేసుకున్న భూములను కలెక్టర్ దష్టి కి తీసుకెళ్లి , సర్వే చేసి పేదలకు పట్టాలిప్పించాలని ఎమ్మెల్యే ని కోరగా ఎమ్మెల్యే ఉన్నతాధికారుల దష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చార నారు . సిపిఎం ప్రతినిధి బందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, వాంకుడోత్ వీరన్న మంద సంపత్, తదితరులు పాల్గొన్నారు.

లోక్యతండా గ్రామ పరిధిలో అక్రమ మొరం దందా

చోద్యం చూస్తున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు

ప్రజా ప్రతినిధుల అండతోనే అక్రమ మొరం దందా

లక్షలు ఆర్జిస్తున్న అక్రమార్కులు

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని లోక్యతండా గ్రామ పరిధిలో జోరుగా అక్రమ మొరం దందా జరుగుతున్న మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్న పరిస్థితి ఉంది. అక్రమ మొరం దందా వెనుక బడా ప్రజాప్రతినిధుల అండ ఉన్నట్లు అందుకే మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారుల పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉండడంతో అక్రమ మొరం దందా వ్యాపారం జోరుగా జరుగుతుందని ప్రజల మధ్య జోరుగా ప్రచారం జరుగుతుంది. అక్రమ వ్యాపారులు లక్షలు ఆర్జిస్తున్న పరిస్థితి. అక్రమ మొరం దందాకు పాల్పడుతున్న వ్యక్తులు పట్టుబడినప్పుడు అధికారులు కఠినచర్యలు తీసుకొనక పోవడంతో లోక్యతండా గ్రామ పరిధితో పాటు మండల వ్యాప్తంగా అక్రమ మొరం దందా వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. బుధవారం మిట్టమధ్యాహ్నం అక్రమ మొరం దందా యథేచ్ఛగా జరుగుతున్న పరిస్థితి ఉంది. అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణం. 2021 మే నెలలో లోక్యతండా గ్రామ శివారు ప్రభుత్వ భూమిలో అక్రమ మొరం దందా కవరేజికి వెళ్లిన మీడియా పై దాడిచేసిన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. అప్పుడు అక్రమ మొరం దందాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోక పోవడం అక్రమ మొరం దందాకు పాల్పడే వారికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. అభివద్ధి పనుల పేరిట లక్షల విలువ చేసే మొరాన్ని తరలించారు. అభివద్ధి పనులకు కూడా మొరం తవ్వకాలకు కాంట్రాక్టర్లు మైనింగ్, రెవెన్యూ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు తెలుపుతున్నాయి. ఇప్పటికైనా లోక్యతండా గ్రామ పరిధితో పాటు మండలవ్యాప్తంగా అధికారులు పర్యవేక్షణ చేసి అక్రమ మొరం దందాకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకొని, మండల వ్యాప్తంగా అక్రమ మొరందందా పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యతతోపాటు. అక్రమార్కులకు బడానాయకుల అండదండలు ఉన్నా కఠినచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు మండల ప్రజలు అంటున్నారు.

ఆర్టీసీ సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవాలి

కొత్త ఆలోచనలతో సంస్థ వద్ధికి పాటుపడాలి

టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

నవతెలంగాణ-హన్మకొండ



ఆర్టీసీ సిబ్బంది ఎప్పటికప్పుడు తమ పనితనం మెరుగు పరుచుకుంటూ సంస్థ వద్ధికి పాటుపడాలని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ పిలుపునిచ్చారు. రవాణా వ్యవస్థలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అప్‌డేట్ అవుతూ కొత్త ఆలోచనలు చేయాలన్నారు. వరంగల్ రీజియన్ అధికారులతో స్థానిక ఆర్ఎం కార్యాలయంలో సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రీజియన్ పనితీరు, రూట్ల క్రమబద్ధీకరణ, లాభనష్టాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ ప్రయాణికులు, సిబ్బంది ఆర్టీసీకి రెండు కండ్లు లాంటివని సంస్థ వీరిద్దరికి ప్రాముఖ్యత ఇస్తుందని చెప్పారు. ప్రతి ఒక్క సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టీఎస్ఆర్టీసీకి ప్రయాణికులే దేవుళ్లని వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందనే విషయం మరిచిపోవద్దన్నారు. గత ఏడాది ప్రయాణికులు సంస్థను మంచిగా ఆదరించారని గుర్తు చేశారు. అంతకుముందు హన్మకొండ బస్టాండ్‌ను పరిశీలించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. బస్సుల్లో కల్పిస్తోన్న సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా ప్రోత్సహించాలని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఇతరులకు చెప్పాలని వారిని కోరారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ విస్తరణ పనులను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ పి.ప్రావీణ్య, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సుందరరాజ్ యాదవ్‌తో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ పరిశీలించారు. విస్తరణపనుల పురోగతిపై వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంతో పోల్చితే హన్మకొండ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అత్యాధునిక హంగులతో కూడిన ప్లాట్‌ఫాంలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. అలాగే వరంగల్-1, 2 డిపోలను ఎండీ సజ్జనర్ గారు సందర్శించి అందులోని వివిధ విభాగాలను పరిశీలించారు. సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై డిపోల పనితీరు బాగుందని మెచ్చుకున్నారు. ఏసీ బస్సులను శుద్ధి చేసే విధానాన్ని ఆవిష్కరించిన సిబ్బందిని ఈ సందర్భంగా ప్రశంసించారు. నూతన ఆవిష్కరణలు చేసే ఉద్యోగులను సంస్థ ప్రోత్సహిస్తుందని చెప్పారు.

టీఎస్ఆర్టీసీకి సహకరించండి...

టీఎస్ఆర్టీసీకి సహకరించాలని వరంగల్, హన్మకొండ జిల్లాల అధికారులను ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. వరంగల్ పర్యటనలో భాగంగా ఆయన పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను స్వయంగా కలిశారు. వరంగల్ సీపీ రంగనాథ్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ బీ.గోపి, హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్వినిలను కలిశారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్ఆర్టీసీ ఈడీ(ఆపరేషన్స్) పీవీ మునిశేఖర్, కరీంనగర్ ఈడీ వి.వెంకటేశ్వర్లు, వరంగల్ ఆర్ఎం జే.శ్రీలత పాల్గొన్నారు.



చిరు వ్యాపారాలతో ఆర్థిక ప్రగతి

నవతెలంగాణ-పర్వతగిరి

చిరు వ్యాపారాల తోనే ఆర్థిక ప్రగతి సాధించవచ్చని టీఆర్ఎస్ మండల నాయకుడు, చింత నెక్కొండ ఎస్ఎంసి చైర్మన్ గటిక మహేష్ అన్నారు. మండలం లోని చింత నెక్కొండ గ్రామంలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ కు ఆర్థిక సహాయం అందించారు. కుమార్ ఏర్పరచుకున్న చెప్పుల షాపు ను గురువారం మహేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ధబ్బెట యాలాద్రి, పార్టీ ఉపాధ్యక్షుడు తాళ్ల యాకూబ్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి, ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈవోగా నవ్య, హెచ్ఎంగా కుసుమ నవదీప్, ఎంఈఓగా అక్షయతో పాటు మిగిలిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బండారి మధు మాట్లాడుతూ ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ఫిజిక్స్ ఉపాధ్యాయులు రామచంద్రారావు సహాయంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, భాస్కర్, రామచంద్రారావు,శారద పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించిన ఆర్డిఎఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రపంచ పునకోసి శొటో కాన్ కరాటే వారి ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదీల లో నిర్వహించిన 28వ అంతర్జాతీయ యూరో ఏసియన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ముంబైలో జరిగాయి. ఈ పోటీలలో పర్వతగిరి మండలం లోని ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో కల్లేడ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న గట్ల మను శ్రీ దేశ,విదేశాల నుండి పాల్గొన్న 1600 మందిలో క్రీడాకారిణిలో కటాఫ్, స్పరింగ్ విభాగాలలో అత్యంత ప్రతిభను కనపరిచి రెండు బంగారు పతకాలు సాధించి తెలంగాణ కీర్తిని,అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిందని ఆర్డి డి ఎఫ్ కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్,వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎ.ఓ ఏకాంబరం, కోచ్ శ్రీదర్ మూర్తి,బిక్షపతి, సునీత,శ్రీలత తదితరులు అభినందనలు తెలిపారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ సెక్రెటరీకి వినతి పత్రం అందించిన కార్మికులు

నవతెలంగాణ-మట్వాడ

జిడబ్ల్యూఎంసి కార్మికుల సమస్యల పరిష్కరించలని కోరుతూ ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వ సారధ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన తెలంగాణ మున్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ కి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టర్ , ఔ వుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఆర్ఎస్కెవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. సందర్భంగా యూనియన్ నాయకుడు రాజేష్ కన్నా మాట్లాడుతూ కార్మికుల సమస్యల మీద సమాన పనికి సమాన వేతనం26000 రూపాయలు ఇవ్వాలని కార్మికుడు చనిపోతే 50 వేల రూపాయలు సమాధి ఖర్చులకు ఇవ్వాలని అర్బన్ మలేరియా 90 మంది కార్మికులను ఔట్సోర్సింగ్ కార్మికుల గుర్తించి వారికి ఈఎస్ఐ .పీఎఫ్. వర్తింపజేయాలని452 కార్మికులను హార్టికల్చర్ భారీ వాహనాలు నడుపుతున్న వారిని డ్రైవర్ గా గుర్తించి వేతనాలు ఇవ్వాలనీ స్వచ్ ఆటో డ్రైవర్లను ఔట్సోరింగ్ కార్మికుల గుర్తించి అందరితో సమాన వేతన కోరడం జరిగిందనీ మున్సిపల్ సెక్రెటరీ శ అరవింద్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, కూడా చైర్మన్ సుందర రాజన్ యాదవ్, సిక్తా పట్నాయక్, కమిటీ ఇన్చార్జి నాయిని రవి హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు నద్దు నూరి రాజేష్ కన్నా మరియు పుల్ల పున్నం చందర్ రవితేజ అలువాల ఉమేందర్ మట్టెడ అనిల్ కుమార్ పాత రవీందర్ కొంగర అనిల్ సురేందర్, కార్మికులు పాల్గొన్నారు.



ప్రణీత కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్ విప్

నవతెలంగాణ-మట్వాడ

ఇటీవల బావిలో నీళ్ల తోడుతూ ప్రమాదశాత్తు బావిలో పడి మతిచెందిన 29 వ డివిజన్ రామన్నపేట కు చెందిన కాపరబోయిన ప్రణీత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎం ఎల్ ఏ దాస్యం వినయ భాస్కర్ గురువారం పరామర్శించారు. ప్రణీత చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన ఆయన ప్రణీత మతి సంఘటన పై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని అండగా ఉంటామన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎం డి షఫీ , డివిజన్ టీ ఆర్ ఎస్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ ,నాయకులు తాళ్లపెల్లి రమేష్,శ్రీనాథ్, శంకర్, ప్రణీత తల్లీతండ్రులు కాపరబోయిన రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భారతదేశపు మొట్టమొదటి సీపీపీఏ ఐవీఎం బేబిని సృష్టించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ఒయాసిస్ ఫెర్టిలిటీ చరిత్రను తిరగరాసింది. భారతదేశపు మొట్టమొదటి సిపిపిఎ ఐవిఎమ్ (డ్రగ్ ఫ్రీ ఐవిఎఫ్) శిశువు వరంగల్‌లో జన్మించింది. ఒయాసిస్ ఫెర్టిలిటీ కో-ఫౌండర్ %డ% మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ అండ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కష్ణ చైతన్యల ఆధ్వర్యంలో వరంగల్ ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు ఈ ఘనతను సాధించారు. వరంగల్ ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 'భారతదేశంలో మొట్టమొదటి సిపిపిఎ ఐవిఎమ్ బేబీని సష్టించినందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. సిపిపిఎ ఐవిఎమ్ లేదా డ్రగ్ ఫ్రీ ఐవిఎఫ్ అనేది ఒక సంచలనాత్మక సంతానసాఫల్య సాంకేతికత మరియు ఇది పిసిఓఎస్, థ్రోంబోఫిలియా, రెసిస్టెంట్ ఓవరీ సిండ్రోమ్, ఓసైట్ మెచ్యూరేషన్ సమస్యలు మరియు క్యాన్సర్ మరియు తక్షణ చికిత్స అవసరమయ్యే మహిళలకు ఒక వరం లాంటిదని చెప్పవచ్చు. ప్రతి సంతానలేమి సమస్యకు ప్రత్యేకమైన చికిత్సా ఎంపికలు ఉన్నాయని, ఐవిఎఫ్ ఒక్కటే చికిత్స కాదని మనలో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. సిపిపిఎ ఐవిఎమ్ తక్కువ ఇంటెన్సివ్, తక్కువ ఇన్వాసివ్ మరియు మరింత తక్కువ ఖర్చుతో ఉంటుంది. ప్రజలు తమ బిడియాలను మరియు భయాలను వదిలివేసి, తాము ప్రకతిసిద్ధంగా తల్లితండ్రులు కాలేకపోయునట్ల యితే, ప్రత్యామ్నాయంగా సహాయ పునరుత్పత్తి సాంకేతికతను స్వీకరించేందుకు ఇదే సరైన సమయం.శ్రీ సుధాకర్ జాదవ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఒయాసిస్ ఫెర్టిలిటీ, మాట్లాడుతూ "ఒయాసిస్ ఫెర్టిలిటీ ఈ చిరస్మరణీయ అధ్యాయంలో భాగం అయినందుకు చాలా ఆనందంగా ఉంది. భారతదేశపు మొట్టమొదటి సిపిపిఎ ఐవిఎమ్ బేబీకి రూపకర్తగా నిలిచాయి.సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో భాగమైన ఒయాసిస్ సెంటర్ ఫర్ రీప్రొడక్టివ్ మెడిసిన్, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అత్యుత్తమ వైద్య నియమావళిని మరియు పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా దక్షిణ భారతదేశంలో సంతాన సాఫల్యానికి ఒక సరి కొత్త నిర్వచనాన్నిఅందించింది.


ఈ కేంద్రంలోకన్సల్టేషన్, ఇన్వెస్టిగేషన్ మరియు ట్రీట్‌మెంట్‌లకు సంబంధించి ఈ రంగంలో అమలు అవుతున్నవిధానాలకు భిన్నంగా ఒక సరి కొత్త పద్ధతిలో ఒకేచోట, ఒకే రోజు నిర్వహించి తద్వారా కస్టమర్ ఫ్రెండ్లీగా ఉంటూ అన్ని వైద్య సేవలను కూడా ఒక్క రోజులోనే 'ఒన్ స్టాప్'గా అందిస్తున్నది. 2009లో స్థాపించినప్పటి నుండి ఒయాసిస్ అంతర్జాతీయ అనుభవంతో అత్యంత అనుభవజ్ఞులైనఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్‌ల బందం నేతత్వంలోని అధిక నాణ్యత సేవల ద్వారా నడిచే అధిక విజయాల రేట్‌తో అద్భుతమైన ఖ్యాతిని పొందింది. ఒయాసిస్‌కు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఝార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర,మరియు ఒడిశా రాష్ట్రాలలో ప్రస్తుతం 30 కేంద్రాలు ఉన్నాయి.మరింత సమాచారానికి దయ చేసి సంప్రదించండి: 9959154371 / 9985310069.


నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్కో ఏఈ రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారు.







బొడ్రాయి వద్ద బెంచీల వితరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో పునఃప్రతిష్టించిన బొడ్రాయి వద్ద భక్తుల సౌకర్యార్థం స్వర్గీయ పర్కాల నారాయణరెడ్డి-జయమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు ఏర్పాటు చేసిన బెంచీలను గురువారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫరీద్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, ఎడ్ల రమేష్, బోనగిరి గంగాధర్, పోతురాజురాజు, తాళ్లపల్లి జగన్, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, సుధాకర్, ఆకుల హరిప్రసాద్, గోపి, చిదిరాల శరత్, రాజు, రామన్న, రవి, బోనగిరి గిరిధర్, నిలేష్‌రాయ్, రఘు పాల్గొన్నారు.

ఎంపీ కవితకు ఆడబిడ్డ సత్కారం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కల్వలలో బొడ్రాయి పునఃప్రతిష్టాపన సంధర్భంగా ఎంపీ మాలోత్ కవిత గురువారం ఆడపడుచు సత్కారాన్ని అందుకున్నారు. కల్వల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, వార్డు సభ్యురాలు గండి శ్రీదేవి దంపతులు కలిసి ఎంపీ కవితను సాదరంగా తమ ఇంటికి ఆహ్వానించి చీరతో సత్కరించారు. బొడ్రాయి పునఃప్రతిష్టకు ఆడపడుచులను గౌరవించుకోవడం తెలంగాణాలో సాంప్రదాయమని, ఈ సందర్భంగా చీర బహుకరించడం పట్ల సంతోషంగా ఉన్నట్లు ఎంపీ కవిత తెలిపారు. అనంతరం గండి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పేరుపేరునా పలుకరించారు.

విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-బయ్యారం

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు పై అవగాహన సదస్సును గురువారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్‌లో ఎంఈవో బి.పూల్‌చంద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును పరిశీలిస్తూ పర్యవేక్షణ చేయడానికి జిల్లా విద్యాశాఖ నుండి జీసిడివో జి.విజయకుమారి, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. ఈ సదస్సులో జడ్పీహెచ్ఎస్ వెంకట్రాంపురం, బయ్యారం బాలుర, బాలికొన్నత పాఠశాలల, జడ్పీహెచ్ఎస్ ఉప్పలపాడు, జడ్పీహెచ్ఎస్ గంధంపల్లి, కేజీబీవీ బయ్యారం, ఇర్సులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలల, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పట్టణ స్థాయి విద్యార్థులతో పోటీ పడే స్థాయికి ఎదగాలని, కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలని, రాబోయే 10వ తరగతి పరీక్షల్లో 10కి 10 జీపిఏ సాధించాలని, అందుకు ఈ సదస్సు ఉపయోగ పడుతుందని, రిసోర్స్ పర్సన్స్ చెప్పే విషయాలు శ్రద్ధగా విని 100 శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సదస్సులో ఓం ప్రకాశ్ ఫిజిక్స్, ఏ. సురేష్ తెలుగు, యాదగిరి గణిత శాస్త్రం, డాక్టర్ రవి జీవశాస్త్రం, శాంతి కిరణ్ ఇంగ్లీష్, ప్రేమ్ సాగర్ హిందీ, చంద్ర మోహన్ సోషల్ స్టడీస్ సబ్జెక్టు ప్రశ్నా పత్రాలను విశ్లేషిస్తూ ముఖ్యమైనఅంశాలు వివరించి విద్యార్థుందరిలో ఆత్మ విశ్వాసం నింపారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న 160 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భోజనం ఏర్పాటు చేసిన చేతనా ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ల రవి, ఉపాధ్యక్షులు దొడ్డ సీతారామయ్య, సభ్యులు బొందలపాటి రమేశ్, వెనిగళ్ళ వేంకటేశ్వర రావులకు మండల విద్యా శాఖాధికారులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. ఆదినారాయణ, విజయ కుమారి, కె.ఉప్పలయ్య, బి.బాబు, సక్రు, లింగరాజు, శారద, ఉపాధ్యాయులు వీరన్న, వేంకటేశ్వర్లు, వెంక న్న, రవీందర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

నవతెలంగాణ-గార్ల

త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని వివిధ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఎఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత వలన ఒక సబ్జెక్ట్ చెప్పే ఉపాధ్యాయుడు మరో సబ్జెక్టు చెప్పడం వలన విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తూ క్లాసులను సంబంధిత విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించి పౌష్టికాహారం అందించాలన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దంతాలపల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు మండల కంటి వెలుగు కో-ఆర్డినేటర్ చలపతి అన్నారు.మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరానికి వచ్చిన మహిళలకు గురువారం కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయడంతో పాటు, వారికి అవసరమైన కళ్లద్దాలు, మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కోఆర్డినేటర్ చలపతి రావు, అంజయ్య, పంచాయతీ కార్యదర్శి సుజన, ఏఎస్ఎం సుభద్ర, వివో ఏలు నిరంజన్, రమేష్, మల్లేష్, ఆశాలు స్వరూప, సమత,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కవితల పోటీలకు ఆహ్వానం

నవతెలంగాణ-తొర్రూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో మార్చి 5న కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతందని తెలంగాణా సామజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు తెలిపారు. మహిళల జీవితాల్లోని సుఖదుఃఖాల గూర్చి 20 లైన్లకు మించకుండా కవితలను ఈనెల 25 వరకు పంపాలని తెలిపారు. ఎంపిక చేసిన కవితలతో కవితా సంకలనమును రూపొందిస్తున్నామని చెప్పారు. కవితలని 9848811424కి పంపాలని అన్నారు.116 మంది కవులకు మాత్రమే ఈ అవకాశము ఉంటుందన్నారు. మార్చి5న కరీంనగర్‌లో కవిసమ్మేళనము నిర్వహించబడుతుందని అదే సభలో ప్రముఖుల చేత మెమెంటో, సర్టిఫికేట్, శాలువాతో పాటు రెండు పుస్తకాలు ఇస్తామని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇటీవల అనారోగ్యకారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబ స భ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత గురువారం పరామర్శించారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లికి చెందిన ఆవుల మల్లయ్య ఇటీవల మృతిచెందగా వారి స్వగృహానికివెళ్లి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కేసముద్రం విలేజ్‌కి చెందిన న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్, తుంపిల్ల వెంకన్న తల్లి మృతిచెందగా ఆమెచిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ పరామర్శలో ముత్యం వెంకన్నగౌడ్, జెడ్పీకో-ఆప్షన్ మహబూబ్ పాషా,నల్లని నవీన్‌రావు, దామర కొం డ ప్రవీణ్, సట్ల నర్సయ్య, సంకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, గునిగంటి అశోక్, శ్రీరా మోజు మహేశ్వర చారి,అసఫ్ అలీ,పొన్నాల యుగేందర్, బండారు గోపి, ఏర్పుల మహేందర్, ఏర్పులస్వామి,ఏర్పుల వెంకన్న ఆవులరాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-గార్ల

గత కొంత కాలంగా పక్షవాతం తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువా రం మండలంలో జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న వెల్లడించిన వివరా ల ప్రకారం మండలంలోని కొత్త పో చారం గ్రామానికి చెందిన కుక్కల ఎల్లయ్య (52) గత రెండేళ్లుగా పక్షవాతంతో బాధపడుతూ జీవితంపై విరక్తిచెంది బుధవారం పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా కుటుంబసభ్యులు, బంధువులు వెంటనే మానుకోట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మృతుడి కుమారుడు కుక్కల కొండల్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జీపీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-కురవి

గ్రామపంచాయితీ కార్మికులకు కనీసఉద్యోగ భద్రత, సౌకర్యాలు కల్పనకై డిమాండ్ చేస్తూ ఈ నెల 20న మండల కేంద్రం కురవి నుండి మహబూబాబాద్ జిల్లా కలేక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయితీ యూనియన్ (సిఐటియు) జిల్లాస్థాయి సమావేశం ఉపేంద్రాచారీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకులరాజు, కుంట ఉపేందర్‌లు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తుందని, రాష్ట్రంలో అన్నిరకాల ఉద్యోగులకు, ఇతర కార్మికులకు వేతనాలు పెంచి ఒక్కగ్రామ పంచాయితీ కార్మికులకు మాత్రమే పిఆర్సి ప్రకారం వేతనాలు పెంచకపోవడం విడ్డూరంగా ఉందని, జిపి కార్మికులను చిన్నచూపుచూడటం బాధాకరంగా ఉందని తక్షణమే వారికి ఉద్యోగభద్రత, ప్రమాదబీమా, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల డిమాండ్ల సాధనకోసం సీఐటీయూ ఆ ధ్వర్యంలో పాలకుర్తి నుండి ప్రారంభమైన రాష్ట్ర పాదయాత్రలో భాగంగా జిల్లా పాదయాత్ర ఈనెల 20న కురవి నుండి ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు అందరూ కురవికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, జీపీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.అశోక్, బి.అప్పిరెడ్డి, డి.సుధాకర్, రామచంద్రయ్య, శ్రీను, ముజేందర్, సుమన్, వెంకటలక్ష్మి, యస్.కే.లతీఫ్, కుమారస్వామి, వెంకటదాసు, జానిమియా, మంగిలాల్, ఎల్లయ్య కనకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీతో నిరుపేదింట్లో కాంతులు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

కళ్యాణ లక్ష్మితో నిరుపేదింట్లో కళ్యాణ కాంతులు వెలుగుతున్నాయని ఇల్లందు ఎమ్మెల్యే బానో త్ హరి ప్రియనాయక్ అన్నారు.గురువారం మండలంలో మంజూరైన 19మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జిల్లా జెడ్పీ చైర్మన్ బిందునాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదింట్లో ఆడపడుచులు ఘనంగా పెళ్లి జరుపుకోవాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రూ.50 వేల రూపాయలు ఉన్న కళ్యాణ లక్ష్మి నేడు అంచెలంచెలుగా పథకంలోని డబ్బులు రెట్టింపు చేస్తూ నేడు రూ.1,00,116లు తెలంగాణ లబ్దిదార్లకు అందజేయడం గొప్ప విషయమన్నారు. నిరుపేద కుటుంబంలో కళ్యాణ్ లక్ష్మి కళ్యాణ కాంతులు నిండాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, మండల వైస్ ఎంపీపీ తాతా గణేష్ , ఎంపీ డీవో చలపతిరావు, తహశీల్దార్ రమేష్, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు సోమిరెడ్డి, ప్రజా ప్రతినిధులు,సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభకార్యంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్

మండల కేంద్రంలోని వీబీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ నాయకులు అడిదెల వీరభద్రం కుమార్తె వివాహ నిశ్చితార్థం వేడుకకు ఇల్లందు శాసన సభ్యులు బానోత్ హరిప్రియ నాయక్, జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ హాజరై కాబోయే వధూ వరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపురి మౌనిక, వైస్ ఎంపీపీ తాత గణేష్, జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, సర్పంచ్ దనసరి కోటమ్మ, ఎంపీటీసీ శైలజ రెడ్డి, ఉప సర్పంచ్ వీరబోయిన కవిత, ఎంపిటిసి వజ్జ భద్రయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, నాయకులు బానోత్ మురళి కష్ణ, తమ్మిశెట్టి వెంకటపతి, జరుపుల శ్రీనివాస్, బానోత్ లక్ష్మణ్ నాయక్, రెపాకుల వెంకన్న, ఇస్లావత్ వీరన్న, చెరుకుపల్లి నర్సయ్య, తొట్టి కష్ణ, పూర్ణ చందర్ రెడ్డి, బానొత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రాజన్న పాలన : వైఎస్ షర్మిలా

మహబూబాబాద్ జిల్లాకు చేరిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర



నవతెలంగాణ-పెద్దవంగర

అధికారంలోకి వస్తే రాజన్న సంక్షేమ పరిపాలన అందిస్తామని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల అన్నారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం, అవుతాపురం గ్రామంలోకి గురువారం ప్రవేశించింది. మహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున షర్మిల పాదయాత్రకు స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో షర్మిల తన తండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనలో తీవ్రఅసంతప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక పీజీ పట్టాలతో రోడ్లమీద తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనం దోచుకోవడమే కేసీఆర్ నైజమని, రాష్ట్రంలో కేవలం ఆయన కుటుంబమే బంగారు తెలంగాణగా మారిందన్నారు. గ్రామంలోవైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటుపై దుష్ప్రచారం చేసిన ఓ దినపత్రికపై మండిపడ్డారు. నిజాన్ని అబద్ధాలుగా గ్లోబల్ ప్రచారం చేయడంలో ఆ పత్రిక దిట్ట అని, కేసీఆర్ భజన కోసమే పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో వైయస్సార్ విగ్రహం ఏర్పాటును తొలుత బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, గ్రామ మహిళలే నిలువరించి, చలిమంటలతో రాత్రంతా కాపలా కాసి, వైయస్సార్ మీద అభిమానంతో విగ్రహం కట్టించారని పేర్కొన్నారు. దీనికి వైఎస్సార్ బిడ్డగా పడుతున్నానని తెలిపారు. మహిళల పోరాట స్ఫూర్తికి ఆమె అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నాడని దుయ్యబట్టరు. లక్ష 91 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న, కేవలం 43 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చేతులు దులుపుకున్నాడని విమర్శించారు. రైతులకు 40వేలు సబ్సిడీ ఇచ్చే పథకాలను రద్దు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు.

రైతులు రూ. 5వేలతో ఎలా కోటీశ్వరులు అవుతారని ప్రశ్నించారు? డబుల్ బెడ్‌రూం, రుణమాఫీ ఊసే లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగ భతి ఇస్తానని చెప్పి యువతను, ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పి రైతులను కేసీఆర్ మోసం చేశారని దుయ్యబట్టారు. మంత్రి దయాకర్ రావు కబ్జా కోరని, నియోజకవర్గంలో ఆయన చేసిన అభివద్ధి శూన్యం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. పాద యాత్రలో అడుగడుగున సమస్యలేనని, వైఎస్సార్‌టీపీ అధికారంలోకి వస్తే మళ్లీ వైఎస్ పాలన అందిస్తామని వ్యాఖ్యానించారు. మళ్లీ రాజశేఖర్‌రెడ్డి పథకాలకు జీవం పోస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఉంటే వారందరికీ రూ.3వేల పిం ఛన్ అందిస్తామని అన్నారు. అధికారంలోకి వస్తే ఉద్యోగాల భర్తీ పైనే తొలి సంతకం చేస్తామని అ న్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ బిడ్డగా తనకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ప్రేమకు రుణపడిఉంటానని, ఆడబిడ్డను ఆదరించాలన్నారు.

238 రోజులు, 3800 కిలోమీటర్ల పాదయాత్ర

ప్రజాప్రస్థానం పాదయాత్ర గురువారం మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభమైంది. ఉదయం 10:30 గంటలకు జనగామ జిల్లా పాల కుర్తి మండలం, రేగు ల నుండి జిల్లా పరి ధి లోని అవుతాపురం గ్రామానికి చేరుకుంది. వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షురాలు సుజాత మంగీలాల్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నీలం రమేష్, నాయకు లు, మహి ళలు, కార్యకర్తలు షర్మిలకు ఘన స్వాగతం పలికారు.

భయం లేకుండా పదో తరగతి పరీక్షలు రాయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



నవతెలంగాణ-గూడూరు

త్వరలో జరగనున్న పదవ తరగతి విద్యార్థులు భయం లే కుండా పరీక్షలు రాసి మండలం లోని పదవ తరగతి విద్యార్థులం తా పదికి పదిశాతం ఉత్తీర్ణత సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు గూడూరు మండల కేంద్రంలో కళ్యాణ మండపంలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు ఎంఈవో శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు ఈ సదస్సుకు హాజరైన జిల్లా అధికారి రామారావు మాట్లాడుతూ పరీక్షలకు హాజరై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. భయాందోళన లేకుండా ప్రశాంతత మధ్యపరీక్షలు రాసిమంచి ఉత్తీర్ణత శాతంపెంచి మండలానికి మంచి పేరు తేవాలని సూచించారు. సబ్జెక్టుల వారిగా రిసోర్స్ పర్సన్స్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ నోడల్ ఆఫసర్ కే.హనుమంతరావు, ఆర్పీ లు శ్రీలత, సురేష్, మహబూబ్ అలీ, రామ్మోహన్ ,సంపత్, చంద్రశేఖర్ ఆజాద్, బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం మోటివేటర్ రత్న కుమారి, తీగలవేణి హెచ్ఎం బిక్షపతి, అయోధ్యపురం హెచ్ఎం హనుమంత రావు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-బయ్యారం

మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన తుడుం వెంకన్న కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ పెద్దని కోల్పోయి నిరాశ్రయులైన వారి కుటుంబ సభ్యులను ఇల్లందుకు చెందిన మణిజనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్ణాకర్ వారిని పరామర్శించి వారికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కుల పెద్దమనిషి మందుల గణేష్ మాట్లాడుతూ బచ్చలకూరి కర్ణాకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నాడన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పార్టీ నాయకులు స్పందించి నిరుపేద కుటుంబ మైనా తుడుం వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్ణాకర్, లక్ష్మణ్, వార్డ్ మెంబర్ జనక రేణుక లక్ష్మణ్, తుడుం వీరభద్రం, గంట శ్రీనివాస్, హెచ్ రమేష్, కందిపాటి వెంకన్న, పోతురాజు రాజశేఖర్, తుడుం రాజేష్, మరికంటి నరేష్, కొమిరె జనార్దన్, బాల్యం రవి, తుడుం రవి, గుండెపాక సిద్దు, యాకూబ్ పాల్గొన్నారు.

దళితులను విద్యుత్ మీటర్ల పేరుతో వేధిస్తే ఉద్యమిస్తాం

నవతెలంగాణ-ఆత్మకూర్

దళిత కుటుంబాలను విద్యుత్ మీటర్ల పేరుతో వేధిస్తే ప్రజలతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమించి తగిన గుణపాఠం చెప్తామని గుడెప్పాడ్ ఎంపిటిసి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీరం రజనీకర్ రెడ్డి హెచ్చరించారు.గురువారం మండలంలోని గుడెప్పాడ్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గుడెప్పాడ్‌తోపాటు పలు గ్రామాల్లో విద్యుత్ అధికారులు మీటర్లు బిగించుకోవాలని లేకుంటే నోటీసుల పేరుతో దళిత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళిత కాలనీలకు 24 గంటలు ఇవ్వడం జరిగిందన్నారు. టిఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఒకే విడతలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని అన్నారు.







గట్టు మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని సందర్శించిన సీపీ



నవతెలంగాణ-వేలేరు

మల్లికుదుర్ల గ్రామపరిధిలోని గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం వరంగల్ సిపి ఏవి.రంగనాథ్ సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి భక్తుల సౌకర్యార్థం, భద్ర తా ఏర్పాట్లకు పలుసూచనలు చేసారు. కార్యక్రమంలో జెడ్పిటీసి చాడ సరిత, ధర్మసాగర్ సిఐ ఒం టేరు రమేశ్, ఎస్సై కే నవీన్ కుమార్, ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దగాకోరు ప్రభుత్వాన్ని గద్దె దించండి : బీజేపీ



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రాన్ని పాలిస్తోన్న దగాకోరు ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దెదించాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షు డు వద్దిరాజు రాంచందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగానిసోమయ్య అన్నారు. గురువారం వడ్డెకొత్తపల్లిలో శక్తి కేంద్రం ఇంచార్జీ సాయినిరవి ఆధ్వర్యంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి సీఎంగా గద్దెఎక్కిన కేసీఆర్ నేడు ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యాక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మరబోన సుధాకర్, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, గడపురం బిక్షపతి, జలగం ఆనంద్, శ్రీమాన్, కోటి, మేడిపల్లి సోమన్న, బొచ్చు సురేష్ పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఎంపీపీ బానోత్ సుజాత తండ్రి గూగులోతు ఈర్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే బానో త్ శంకర్ నాయక్ పరామర్శించా రు. స్వగ్రామం బోల్లెపల్లిలో అం త్యక్రియల్లో పాల్గొన్నారు. మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

అక్కడికక్కడే ఒకరు మృతి - ముగ్గురికి తీవ్ర గాయాలు

న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళన





నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని నర్సంపేట రహదారిలో పెట్రోల్ బంక్ ముందు నేషనల్ హైవే 365 రోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన సంఘటనలో గంగారం మండల కేంద్రానికి చెందిన ధనసరి లక్ష్మయ్య 45 శరీరమంతా చిదమై అక్కడికక్కడే మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం గంగారం మండల కేంద్రానికి చెందిన ధనసరి లక్ష్మయ్య ముల్కం ప్రభాకర్ కోటేశ్వరి దంపతులు, వారి కూతురు నందిక కలిసి ద్విచక్ర వాహనంపై మట్టివాడలోని ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతున్న గూడూరు మండల లోని పెట్రోల్ బంక్ సమీపంలో మహబూబాబాద్ నుండి నర్సంపేట వైపు వెళుతున్న లారీ ప్రతి స్పీడుతో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ధనసరి లక్ష్మయ్య అక్కడికక్కడే మతిచెందగా ప్రభాకర్ కోటేశ్వరి నందిగా తీవ్రగాయాలతో బయటపడ్డారు. సంఘటన దృశ్యం పెట్రోల్ బంక్ సిసి కెమెరాలో రికార్డ్ అయింది. సకాలంలో స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు తీవ్ర గాయాలైన వారిని ఎంజిఎంకు తరలించారు లక్ష్మయ్య మతి చెందగా వారి కుటుంబ సభ్యులు బంధువులు గురువారం రాత్రి మండల కేంద్రంలో నేషనల్ హైవేపై ఆందోళన ధర్నా చేయగా ఎస్సై సతీష్ చేరుకొని ఆందోళన విరమింప చేయించారు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.

టన్ను నల్లబెల్లం స్వాధీనం - ఏడుగురిపై కేసు నమోదు



నవతెలంగాణ-గూడూరు

వెయ్యికిలోల నల్ల బెల్లం 90 లీటర్ల నాటు సారాయి మూడు వాహనాలు సీజ్‌చేసి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎక్సైజ్‌శాఖ సిఐ బిక్షప తి తెలిపారు. గురువారం వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ బి.కిరణ్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం భవానిగడ్డ తండాలో నాటుసారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించగా ఒక అశోక్ లెలాండ్ గూడ్స్ వాహనం, ఒక టీవీఎస్ ఎక్స్ ఎల్ మోపెడ్, పల్సర్‌మోటార్ సైకిళ్లలో నల్లబెల్లం, నాటు సారాయి తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో 20 బస్తాల నల్లబెల్లం రెండు బస్తాల పట్టిక సుమారు 90 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు భవనిగడ్డ తండాకు చెందిన సునావత్ కిషన్, సునావత్ రాము, సునావత్ వీరు, ఇప్పల్ తండా కు చెందిన ధరావత్ లచ్చిరాం, అశోక్ లెలండ్ డ్రైవర్ ఇరుగడిండ్ల నాగయ్య, కున్సోత్ తండాకు చెందిన కున్సోత్ మంజుల, భూక్యా సురేష్ లపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడుల్లో గూడూరు ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ, కానిస్టేబుళ్లు సుధాకర్, వెంకన్న, యుగంధర్, దేవేందర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ కనకయ్య



నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట గ్రామంలో మూడుజిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ ప్రతీభ వంతులైన క్రీడ కారులను వేలికి తీసేందుకు గ్రామీణస్థాయి క్రీడలుఎంతో దోహదం చేస్తాయన్నారు. ఉన్నతమైన చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకుని స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు ముగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపిటీసి గుండెబోయిన నాగమణి, నాయకులు గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరరావు,పఠాన్, బి.రాంసింగ్, ఎ.వెంకటేశ్వర్లు, కె.కుమార్, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, టోర్నమెంట్ యూత్ కమిటీ సభ్యులు యం.భాస్కర్, మల్సూర్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ అవుతుందని, దీనిని సద్విని యోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ యమున జంపా,మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ లు అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని 4వ వార్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంపై స్థానికులకు కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర సమస్యలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, అద్దాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నేత్ర సమస్యలతో ఎవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ఇది పేదలకు వరమని తెలిపారు. పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించే కంటివెలుగు శిబిరాన్ని వార్డులోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి,యూత్ అధ్యక్షుడు ప్రతాప్, ఆశ వర్కర్లు అరుణ,విజయ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ అర్హుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ-వరంగల్

రెండు పడకగదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పోడు భూములు, 58, 59, 76, 118 ప్రభుత్వ జీఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలకు కంటి వెలుగు కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, రాష్ట్రంలో జీహెచ్ ఎంసీ మినహా యించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42వేలకు పైగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులను కేటాయింపు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 6 వేల 620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ప్రభుత్వం అందించిన ప్రొఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధికారులు వారి దగ్గర ఉన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేయాలని, పోడు భూముల పట్టాల పంపిణీ కొరకు జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు త్వరగా ఆమోదించాలని సూచించారు.జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పాలిగాన్ చెక్ చేసి, సరిగ్గా ఉన్న దరఖాస్తులు వెంటనే పట్టాపాస్ పుస్తకాల ముద్రణకు పంపాలని, తెలంగాణకు హరితహారం కింద వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, వేసవిని దష్టిలో పెట్టుకొని మొక్కల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకో వాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జీఓ 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాలను స్థానిక మంత్రి, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ, ధవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ వందశాతం పూర్తి కావాలని అన్నారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, డీ ఎఫ్ వో అర్పణ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకంతోనే నిరుపేదలకు మేలు : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకంతోనే నిరుపేదలకు మేలు జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ప్రభుత్వ పాఠశాలలోగురువారం కంటి వెలుగు రెండవవిడత శిబిరాన్ని ఆయన ప్రారంభిం చి మాట్లాడారు. ముందుగా కంటి చూపు పరీక్షలకి వచ్చిన వారు వైద్యసిబ్బందికి సహకరించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. నెల రోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు, తదితర శస్త్ర చికిత్సలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ నోడల్ ఆఫీసర్ వాణిశ్రీ మాట్లాడుతూ డాక్టర్ విజయరాజు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రభుదాసు, డాక్టర్ అనూష, డాక్టర్ పద్మారాణి, డాక్టర్ జయపాల్‌ల పర్యవేక్షణలో పంచాయతీ గ్రామాలతో పాటు కార్పొరేషన్ విలీన గ్రామాల ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో 5,026 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 892 మందికి కంటి అద్దాలను అందజేశామని, ఇంకా 510 మందికి కావాల్సిన అద్దాలను తయారు చేసేందుకు ఆర్డర్ చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు ప్రతీకేంద్రంలో 180 నుంచి 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గురుమూర్తి శివకుమార్, గుగులోతు దివ్యరాణిరాజునాయక్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు హరికుమార్, మోకెనపల్లి రాజుకుమార్, సూపర్‌వైజర్లు లక్ష్మన్, ఆఫ్తాల్మాలజిస్టు శివనందిని, డీఈఓ సునిత, రాధిక, ఎల్‌పిహెచ్ కందుకూరి సంతోష్, సులోచన, సుకన్య, రజిత, విజయనిర్మల, ఆశాలుశైలజ,ఉమ,రాజేశ్వరీ, పుష్ప, ఆర్‌పీలు పాల్గొన్నారు.

గేట్‌వాల్వ్ గుంతను పూడ్చివేసిన కార్పోరేషన్ సిబ్బంది

'నవతెలంగాణ'కు డివిజన్ ప్రజల కృతజ్ఞతలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి దేవస్థానం ముందు గేట్‌వాల్వ్ మరమ్మత్తు కోసం తీసిన గుంతను కార్పోరేషన్ సిబ్బంది గురువారం పూడ్చివేసారు. ఈ నెల 18న జరగబోయే శివరాత్రి రోజున శివాలయానికి వచ్చే భక్తులకు ప్రమాదకరంగా ఉందని 'నవతెలంగాణ' 66వ డివిజన్ ఇంచార్జి కార్పొరేషన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఏఈ తక్షణమే వర్క్ ఇన్‌స్పెక్టర్ తోట సురేందర్, తాగునీటి సరఫరా ఇంచార్జి దామోదర్‌ను పురమాయించి స్వయంగా ఏఈ పనులను పర్యవేక్షించి మరమ్మతు పనులు పూర్తి చేయించారు. దీంతో స్థానిక ప్రజలు, శివుడి భక్తులు కార్పోరేషన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్‌కు, 'నవతెలంగాణ' విలేఖరికి కృతజ్ఞతలు తెలిపారు.

జనగామలో విషవాయువు : పలువురికి అస్వస్థత





నవతెలంగాణ-జనగామ

విషవాయువుతో జనగామ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పలువురికి అస్వస్థతగా మారిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం రాత్రి ఆకస్మికంగా ఒక రకమైన విషవాయువు రావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉండే స్థానిక ప్రజలతో పాటు ఆసుపత్రిలో ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషవాయువుతో 20 నుంచి 30మందికి పైగా దగ్గుతో పాటు వాంతులు బారిన పాడిన సంఘటన చోటుచేసుకుంది. ఈఘటనపై స్థానిక అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. మిషన్ భగీరథకు చెందిన క్లోరిన్ సిలిండర్ లీకేజీ వాసనగా పలువురు చెబుతున్నారు ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మట్టెవాడ సీఐ రమేష్‌పై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-మట్టెవాడ

పోలీస్‌శాఖలో విధులను దుర్వినియోగంచేస్తూ బాధితుల పక్షాననిలవని పోలీస్ అధికారుల పట్ల వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి కఠినంగా వ్యవహరి స్తున్న విషయం విధితమే. గాడితప్పి వ్యవహరిస్తున్న పోలీసు అవినీతి అధికారుల ను విధుల నుండి బహిష్కరిస్తున్న వరంగల్ సిపి తాజాగా గురువారం రాత్రి వరంగల్ డివిజన్ పరిధిలోని మట్టవాడ స్టేషన్‌హౌస్ ఆఫీసర్ సిహెచ్.రమేష్‌ను సస్పెండ్ చేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. భూ తగాదా కేసులో కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి బాధితులకు వ్యతిరేకంగా వ్యవహరించినదుగ్గాను బాధితులకు న్యాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అన్న వివరాల మేరకు విచారణ చేసిన అనంతరం మట్టెవాడ సిఐపై చర్యలకు పూనుకున్నాడు. సీపీ ఏవి రంగనాథ్ తీసుకుంటున్న చర్యల వల్ల విధులను దుర్వినియోగం చేస్తున్న పోలీస్ అధికారుల్లో భయం నెలకొంది. విధులను దుర్వినియోగం చేస్తున్న మరి కొంతమంది పోలీస్‌అధికారుల అధికారుల చిట్టా సిపి దగ్గర ఉన్నట్లుగా వారి పైన కూడా త్వరలోచర్యలు తీసుకోనున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని

నవతెలంగాణ-కాజీపేట

క్రీడలలో గెలుపు ఓటములు సమానమని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు బోల్లికొండ వినోద్ కుమార్ అన్నారు.అరూరి గట్టుమల్లు మెమో రియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో కాజీపేట మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ విన్నర్ గా 46వ డివిజన్ మడికొండ జట్టు మండలంలో విజయం సాధించింది.

కాజీపేట మీదుగా పలు రైళ్ల ఆలస్యం

కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు రీ షెడ్యూల్ 12 గంటలు..

ఉదయం 5:30 కు కాజీపేటకు రానున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్

దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు దారిమళ్లింపు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ సికింద్రాబాద్ రైల్వే సెక్షన్లో బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం గోదావరి ఎక్స్ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే పలు రైళ్ల ఆలస్యంగా నడిచాయి. హైదరాబాద్ న్యూఢిల్లీ మధ్య నడిచే తెలంగాణ గంటన్నర, చత్రపతి శివాజీ మహారాజ్ టర్మినల్ భువనేశ్వర్ల మధ్య నడిచే కోణార్క్ గంట, సికింద్రాబాద్ గుంటూరుల మధ్య నడిచే ఇంటర్సిటీ గంట, హైదరాబాద్ హైరాల మధ్య నడిచే ఈస్ట్ కోస్ట్ గంట, సికింద్రాబాద్ గుంటూరు మధ్య నడిచే గోల్కొండ గంట, సికింద్రాబాద్ విజయవాడ మధ్య నడిచే శాతవాహన అరగంట ఆలస్యంతో పాటుగా పలు రైలు ఆలస్యంగా నడిచినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

కృష్ణ ఎక్స్‌ప్రెస్ రీ షెడ్యూల్ ...

గోదావరి రైలు పట్టాలు తప్పడంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు తిరుపతి అదిలాబాద్ మధ్య ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతి రైల్వే స్టేషన్లో రీ షెడ్యూల్ చేసి నడిపిస్తున్నారు. తిరుపతి అదిలాబాద్ మధ్య నడిచే కష్ణ ఎక్స్ప్రెస్ రైలు గురువారం ఉదయం 5:45 నిమిషాలకు బయలుదేరవాల్సి ఉండగా రైల్వే అధికారులు రీ షెడ్యూల్ చేసి సాయంత్రం 6 గంటల 8 నిమిషాలకు తిరుపతి నుంచి 12 గంటల ఆలస్యంతో ప్రారంభించారు. కష్ణ ఎక్స్ప్రెస్ రైలు గురువారం సాయంత్రం ఐదు గంటలకు కాజీపేట చేరుకోవాల్సి ఉండగా శుక్రవారం ఉదయం ఐదున్నరకు చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.

దారి మళ్లింపు ...

సికింద్రాబాద్-దానాపూర్-సికింద్రాబాద్ల మధ్య నడిచే దానాపూర్ ఎక్స్ప్రెస్ రైలు రాకపోకల్లో కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా కాకుండా దారి మళ్లించి సికింద్రాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పెద్దపల్లి రైల్వే స్టేషన్ల మీదుగా నడిపించారు.

కోర్టు ధిక్కరణ కేసులో అరెస్టు

నవతెలంగాణ-గార్ల

మండలంలోని కోట్యానాయక్ తండా పంచాయతీ ఒంటి గుడిసె తండాకు చెందిన భూక్యా నరేష్ కోర్టు కు హజరు కాకపోవడం తో కోర్టు ధిక్కరణ కేసు లో నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించి నట్లు ఎస్సై బానోత్ వెంకన్న గురువారం తెలిపారు.2017 సంవత్సరంలో ఓ రేపు కేసులో నిందితుడైన నరేష్ కోర్టు కు హజరు కాకపోవడంతో మహబూబాబాద్ జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ నాన్ బెలబుల్ వారెంటు జారీ చేయడం జరిగిందని తెలిపారు.మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిందితుడిని అరెస్టు చేసి కోర్టు లో హజరు పరచి జైలుకు తరలించి నట్లు తెలిపారు.మండలంలో ఉన్న నిందితులు ఎవరైనా కోర్టు వాయిదా లకు హజరు కానీ యెడల అరెస్టు లు చేసి జైలు కు తరలిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల ప్రజలు బ్యాంకు సేవలు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ధర్మసాగర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. గురువారం నాబార్డ్ వారి ఆర్థిక సౌజన్యంతో మండలంలోని జానకిపురం గ్రామంలో మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారులతో బ్యాంకు అందిస్తున్న సేవలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న డిపాజిట్‌పథకం సహకార మిత్ర 499 రోజులకు అత్యధికంగా 8 శాతం వడ్డీ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.లక్ష కంటే ఎక్కువ మొత్తం డిపాజిట్ చేస్తే 8.1 శాతం వడ్డీ అందిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. బ్యాంకు అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలు కోళ్ళ,గొర్రెలు,గేదెల పెంపకం ట్రాక్టరు, హార్వెస్టర్ కొనుగోలు, విద్యార్థులకు ఉన్నత చదువులకు విద్యార్థములు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిఎం కురువ ఏఎంజి బాలకష్ణ పాల్గొన్నారు.

బంజారాలకు ఆదర్శ దైవం సేవాలాల్



నవతెలంగాణ-పర్వతగిరి

బంజారా జాతి ఉనికి, గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ అని ఆయన బంజారా లకు ఆదర్శ దైవం అని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వన్,ఎస్టీ బాలుర వసతి గహం సంక్షేమ అధికారి రాంచందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రం లోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం శ్రీ సంత్ సేవా లాల్ 284 వ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైన క్రమంలో బంజారా జాతి ని సన్మార్గంలో నడిపిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్,భీమా, ఎం.రవీందర్,రాంజీ, కీర్యా,దేవేందర్,తుల్సాశ్రీ రాం, మోహన్, చందూలాల్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



నవతెలంగాణ-గార్ల

సేవాలాల్ మహరాజ్ గిరిజ నుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని రాజు తండా సర్పంచ్ భూక్య రాంబాబు హరిలాల్ అన్నారు. మండలంలోని రాజుతండ గ్రామంలోసంతుసేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి గిరిజన సాంప్రదాయ పద్దతిలో భోగ్‌భండారో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు చేసిన సేవలను కొనియాడారు. సేవాలాల్ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సేవాలాల్ చూపిన బాటలో పయనించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సేవాలాల్ మహారాజ్ గుడిని గ్రామంలో నిర్మించాలని గ్రామస్తులు తీర్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బానోత్ మంజుల, మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, బి.హరిలాల్, బి.కిషన్, మాళోత్ హరి రాం, మాళోత్ బాబు, యం.బుచ్చు, పంచాయతీ కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పాలకుర్తిలో రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ గురువారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలతో కలిసి మాట్లాడారు. ప్రజాభిమానం కలిగిన ఓటమి ఎరగని ఎర్రబెల్లి వంటి నికార్సైన నాయకున్ని రేవంత్ రెడ్డి దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లను పట్టించుకోని రేవంత్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లిని విమర్శించడం తగదన్నారు. బెదిరించి ఆస్తులు సంపాదించుకున్న రేవంత్ రెడ్డి ఎర్రబెల్లిని కబ్జాలు చేసిండని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఏ పార్టీలో వెళ్లిన ఆ పార్టీ నాశనం కావడం ఖాయమన్నారు. మచ్చలేని నాయకుడిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.నియోజకవర్గాన్ని అభివద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతున్న ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. 70 సంవత్సరాల్లో కాంగ్రెస్ చేయలేని అభివద్ధిని కేవలం 8 సంవత్సరాలల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని యాత్రలు చేసినా చివరికి గెలిచేది నిలిచేది బీఆర్ఎస్ పార్టీ నేనని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, సర్పంచ్లు మాలోత్ కాలు నాయక్,హపావత్ సురేష్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంకుష్, కొమరయ్య,కుర్ర శ్రీనివాస్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,స్వామి నాయక్, రమేష్ గౌడ్,చెట్టుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని బాసాని వర్గానికి చెందిన పద్మశాలి కులస్తులు ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహించుకునే ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలను గత 4 రోజుల నుండి అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. ఒగ్గు పూజారులు సంస్కతి సంప్రదాయాలతో పెద్ద పట్నం వేసి పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ ఉత్సవాలలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, శివ మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, కుల పెద్దలు లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, శ్రీనివాస్, రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఆస్తులు పెంచుకోవడం పైనే ఎమ్మెల్యే దృష్టి

మాజీ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

నియోజకవర్గ అభివద్ధిని గాలికి వదిలేసి సొంత ఆస్తులు పెంచుకోవడం పైనే స్థానిక ఎమ్మెల్యే దష్టి సాధించారని మాజీ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ చేపడుతున్న హాత్ సే హాత్ జూడో యాత్ర గురువారం 21వ డివిజన్ లో ఏఎం - పిఎం హెూటల్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివద్ధి తప్ప ఇప్పుడు జరిగిన అభివద్ధి ఏమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే లాభాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారేడు నర్సయ్య, కొమ్ముల సందీప్, ఖలీల్, బొట్ల సదానందం, సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లి కష్ణ, కూరతోట సదానందం, మీసాల ప్రకాష్, చిప్ప వెంకటేశ్వర్లు, కుసుమ సతీష్, సయ్యద్ వసిం, దాసరి రాజేష్, సిద్దం రాము, స్వప్న, మురళి, పుష్ప, శ్రీలత, కిషోర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన శామంతుల

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బండా ప్రకాష్ ను గురువారం పోపా అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోపా రాష్ట్ర నాయకులు మాటేటి అశోక్, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హస్తం పేదల నేస్తం : రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఐనవోలు

దేవస్థానం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని పాదయాత్రగా బయలుదేరి పెరుమాండ్ల గూడెం మీదిగా వెళ్తూ గ్రామ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ల్యాండ్ పులింగ్లో మా భూములు పోతున్నాయని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న విద్యుత్ అధికారులతో కాసేపు ముచ్చటించారు. ప్రతిరోజు రైతులకు ఇవ్వాల్సిన కరెంటును ఎన్ని గంటలకు ఇస్తున్నారని మళ్లీ ఎన్ని గంటలకు నిలిపి వేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ తీస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పి రైతులను రాత్రిపూట పొలంలోకి వెళ్లకుండా చేసి ఇప్పుడు మళ్ళీ తిరిగి అదే కష్టాలను వారికి తీసుకొచ్చాడని ఆరోపించారు. అధికారపార్టీ నుండి పది మందికి పార్టీలోకి కండువా కప్పిన ఆహ్వానించిన రేవంత్ రెడ్డి, అనంతరం పంతిని రైతులు , ప్రజలతో మాట్లాడుతూ పాదయాత్రను వర్ధన్నపేట వరకు కొనసాగించారు.

అధికారమే లక్ష్యంగా కదం తొక్కాలి : ఇనుగాల

నవతెలంగాణ-దామెర

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు కదంతొక్కి పార్టీని విజయతీరాలకుచేర్చాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. దామెర, పరకాల లో జోడోయాత్ర విజయవంతం కొరకు దామెర మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఊరుగొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి రేవంత్ రెడ్డి యాత్రలో కదంతొక్కుతూ యాత్ర విజయం కోసం ప్రజాక్షేత్రంలో అడుగులు వేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాసులు, బ్లాక్ అధ్యక్షులు బీరం రజనీకర్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, ఎంపీటీసీ శనిగరం సుధాకర్, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, దుబాసి రాజేందర్ పాల్గొన్నారు.

18న కళ్యాణ మహోత్సవం, మహాశివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధి శ్రీహనుమత్ సహిత శ్రీ రాజరాజేశ్వరి పంచాయతన మందిరంలో ఈ నెల 18న మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మండల ప్రజాప్రతి నిధులు, అధికారులు, మీడియా, ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. గురువారం ఆహ్వాన ప్రతులను అందరికి అందజేశారు. మహోత్సవానికి శ్రీహనుమత్ సహిత మందిరం సర్వాంగ సుందరంగా ముస్తాబైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



కంటి వెలుగును ఎంపీపీ, సర్పంచ్ ప్రారంభం

నవతెలంగాణ-తరిగొప్పుల

పేదల కళ్ళల్లో ఆనందం నింపడానికే కంటి వెలుగు కార్యక్రమమని ఎంపీపీ జొన్నగొని అరిత సుదర్శన్ గౌడ్ అన్నారు. గురువారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధి అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ తో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి అనేక మందికి కంటి అద్దాలను అందించారని అన్నారు. తిరిగి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యదర్శి అమరేందర్ రెడ్డి,వార్డ్ సభ్యులు రమేష్,తాటి శ్రీనివాస్, డాక్టర్లు రవితేజ, అజయ్ కుమార్, సూపర్వైజర్ శీను, డీఈవో అక్రమ్, జగదీష్, ఏ ఎన్ ఎం రాధిక,ఆశ వర్కర్స్ స్వప్న, కల్పన, అంగన్వాడీలు రమ రజిత యూత్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎంతో ఉపయోగకరం

ములుగు : కంటి వెలుగు ప్రోగ్రాం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కన్నాయిగూడెం సర్పంచ్ అళ్ళెం సదానందం, కాశిందేవి పేట్ ఎంపీటీసీ దేవర్నేని స్వామి రావు అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం పిహెచ్సి పరిధిలోని కన్నాయి గూడెం గ్రామంలో గ్రామంలో గురువారం కంటి వెలుగు ప్రోగ్రాం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్యాంపుకు వసతుల ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంటి వెలుగు ప్రోగ్రాం ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపట్టే కంటి వెలుగు కార్యక్రమాన్నీ ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారి సిరాజుద్దీన్, ఆప్తమాలిక్ వినయ్, డీఈవో మమత, హెల్త్ సూపర్వైజర్ ఉష, పంచాయతీ కార్యదర్శి దీపిక, ఏఎన్ఎంలు పూల్ బంద్ ,సమ్మక్క, ఆశాలు విజయ,సమ్మక్క,సుజాత, వజ్ర, తదితరులు పాల్గొన్నారు.

కంటికి వెలుగునిద్దాం : సీఐ కిరణ్

మహాదేవపూర్ : గ్రామ పంచాయతీలోని కంటి వెలుగు శిబిరంలో సిఐ కిరణ్ దంపతులు గురువారం కంటి పరీక్షలు చేసుకొని, మందులు తీసుకున్నారు. సామాజిక బాధ్యతగా సిఐ కిరణ్ దంపతులు కంటి వెలుగు ను సద్వినియోగం చేసుకున్నందుకు సంతోషిస్తున్నామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య,ఎ ార్డు సభ్యులు పోత రామకష్ణ,నాయకులు కురిశెట్టి పవన్, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణ విద్యాలయంలో

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని రామకష్ణ విద్యాలయంలో గురువారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఆదర్శంగా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన తోటి విద్యార్థిని సందెల నవ్య శ్రీ డీఈవోగా వచ్చి తనిఖీ చేస్తుండడంత ు తోటి విద్యార్థిని పాఠశాలలో జరుగుతున్న విషయా లను క్షుప్తంగా అడిగి తెలుసుకోవడం ఆకట్టు కుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్, లావణ్య పాల్గొన్నారు.



రైతుల పేర్లు చెప్పి దోచుకుంటున్నరు

పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ- మహాదేవపూర్

రైతుల పేర్లు చెప్పి ఎరువుల దుకాణాలు తెరిచి ఎక్కువ రేట్లకు పురుగుల మందులు అమ్ముతూ అదే రైతులను మోసం చేస్తూ ఉంటే వ్యవసాయ ఆఫీసర్లు చోద్యం చూస్తున్నారని మహాదేవ పూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి మండిపడ్డారు. గురువారం ఎంపీపీ రాణి బాయ్ రామారావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. ఆరోకోరగా హాజరైన సభ్యులు , ఆఫీసర్లతో సాగిన సమావేశం లో ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఎప్పటిలాగే చేస్తాం చూస్తాం అంటూ ఆఫీసర్లు మాటలు చెప్పారని ప్రజా ప్రతినిధులు వాపోయారు. 1100 రూపాయలు కు అమ్మాల్సిన పత్తి కి కొట్టే పురుగుల మందులు రూ.2500 నుండి రూ.3000 వరకు అమ్ముతున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. డీసీఎంఎస్ ఎరువులు పక్కదారి పడుతున్నాయని రైతులకు న్యాయం చేయాల్సింది పోయి వ్యవసాయ శాఖ ఆఫీసర్లు వారితో కుమ్మక్కై రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఓ విషయంపై ఓ గ్రామ సర్పంచ్‌ను, ఎంపీటీసీని గ్రామంలోని సమస్యలపై వచ్చిన విషయం పై ఎంపీపీ వివరణ అడగగా వారు తమకు అవగాహన లేదని తెలపడం విశేషం. ఏకంగా ఓ గ్రామ సర్పంచ్ ఐతే వ్యవహారాలన్నీ మా ఆయన చూసు కుంటాడు అని చెప్పగా ఎంపీపీ తో సహా సభికులందరూ నవ్వడం ఆశ్చర్యానికి గురి చేసింది. సమాజంలో మహిళా ప్రజా ప్రతినిదుల పై జరుగుతున్న అన్యాయాన్ని సభికులందరూ సమర్దిన్చినట్టు అయింది. మహిళ అయి ఉండి కనీసం ఆ విషయాన్ని వ్యతిరేకించని ఎంపీపీ పై పలువురు ఇదెక్కడి చోద్యమని ముక్కున వేలేసుకున్నారు.

ప్రజా సమస్యల పై అవగాహన లేమి ... సర్ది చెప్పిన ఎంపీపీ

గురువారం జరిగిన సరవసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు , ఆఫీసర్లు చెప్పింది విన్నారు తప్ప ఒక్కరిద్దరు ప్రజాప్రతినిధులు తప్ప మిగతా వారు ఎలాంటి ప్రశ్నలు లేవనేత్తలేదు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించలేదని వరంగల్ నుండి రావడం జరుగుతుందనిఎంఈఓ పర్యవేక్షణ లేదని సభ్యులు ఆరోపించారు మహాదేవపూర్ లో అక్రమ కట్టడం జరుగు తున్నాయనిఎవరు పట్టించుకోలేదని సభ్యులు ఆరోపించారు. అన్నారం బస్సు కల్పించాలనించాలని ఎంపీటీసీ దుర్గయ్య కోరారువివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి గుడాల అరుణఎంపీడీవో శంకర్ నాయక్, వైస్ ఎంపీపీ బండం పుష్పలత, డిప్యూటీ తాసిల్దార్ కష్ణ ఎంపిటిసిలు ఆకుతోట సుధాకర్, మమతా నాగరాజు, సల్లా రమ మడక తిరుమల, ప్రతాప్ రెడ్డి, బీసుల జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు లేదు

నవతెలంగాణ-జనగామ డెస్క్

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా పాలకుర్తిలో మంత్రిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి జంగా రాఘవరెడ్డి తోడు దొంగలని విమర్శించారు. ప్రజలు 2018



ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని, అలాంటి వ్యక్తులు ప్రజల మనిషి దయాకర్ రావును విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి చేస్తున్న అభివృద్ధి పట్ల జంగా రాఘవరెడ్డి చేస్తున్న అవినీతి పట్ల బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. చెన్నూరు పాలకుర్తి రిజర్వాయర్ల ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు మంత్రి ఎర్రబెల్లి కృషి చేస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి,తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డి, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి లావుడియా మల్లు నాయక్, మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, ఉపసర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్,మండల అధ్యక్షుడు ఆకారపు ఉపేందర్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య తో పాటు డిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర బుధవారం మండలకేంద్రం నుండి పాలకుర్తి వైపు కొనసాగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా డిసిసి అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి అధ్వర్యంలో మాజీ బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి దామోదర్ రెడ్డి,ఇప్ప వీరారెడ్డి,కొత్త రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా రేవంత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీపిసిసి సభ్యుడు డాక్టర్ ఎల్ లక్ష్మి నారాయణ నాయక్, జిల్లా ఎస్సీసెల్



అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,మండలాధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-దేవరుప్పుల

దయన్నను విమర్శే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో అన్నారు.మండలంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను కన్పించే విధంగా ఇండ్లపై కట్టుకుని దయన్నపై, బీఆర్ఎస్‌పై ప్రజలు ఈమ ఈఅభిమానాన్ని చూపించారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆగకుండా నడిచే మోటర్లు దేవరుప్పుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం, సీసీ రోడ్లు అన్ని మంత్రి ఎర్రబెల్లి చొరవతోనే ఏర్పాటయ్యాయన్నారు. ఇవన్నీ గుర్తు పెట్టుకుని మాట్లాడాలన్నారు. దమ్ముంటే పాలకుర్తి లో పోటి చేయాలన్నారు. మరోసారి దయాకర్‌రావు గురుంచి చెడుగా మాట్లాడితే ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అంగరంగ వైభవంగా చండికా విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-జనగామ డెస్క్

ప్రముఖ పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీన రసింహస్వామి ఆలయంలో చండిక అమ్మవారి ప్రతిష్ట గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, నర్సంపేట, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెలి మాట్లాడుతూ ఈనెల 17 నుండి 21 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో చంద్రిక అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే పాలకుర్తి జాతరను విజయవంతం చేయాలని ప్రజలను





కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ప్రధాన అర్చకులు దేవగిరి రామన్న, కార్యనిర్వహణ అధికారి నందూరి రజని కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలో గురువారం స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నియోజకవర్గంలోని స్టేషన్ఘన్పూర్ మండలం కొత్తపల్లి, చిల్పూరు మండలము పల్లగుట్ట, లింగాలగణపురం మండలం కళ్లెం గ్రామాల్లో నిర్మాణాలు పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ను కోరారు. స్టేషన్‌ఘన్పూర్‌లోని మిగతా గ్రా మాల్లో మంజూరై అసంపూర్తి నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇంకా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం కానీ గ్రామాల్లో సైతం నిర్మాణాలు ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిప దికన ల్యాండ్ అలాట్మెంట్ చేయడంతో



పాటు లబ్దిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా పూర్తి చేసేందుకు సంబంధిత మండల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గం కోఆర్డినేటర్ కెసిరెడ్డి మనోజ్ రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ రంగు రమేష్ తదితరులు ఉన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నాయకులు

నవతెలంగాణ - ములుగు

నూతనంగా ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గాష్ ఆలంను ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ ఇరుగు పైడి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపారు.ఈ సంధర్భంగా ఎంఆర్పిఎస్ చేస్తున్న ఉద్యమాల గురించి, సామాజిక సమస్యలపై చేస్తున్న పోరాటం గురించి చర్చించారు. జిల్లాలోని క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు తగిన చొరవ తీసుకోవాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో ఏంఎస్పి ములుగు



జిల్లా సీనియర్ నేత మడిపెల్లి శ్యామ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తోకల రాంబాబు మాదిగ,ఎంఎస్పి నాయకులు ఇరుగు ఆజాద్ తదితరులు ఉన్నారు.

సాంబశివరావు కుటుంబానికి అండగా ఉంటాం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్.

నవతెలంగాణ-గోవిందరావుపేట

అనారోగ్యంతో మృతి చెందిన దార్ల సాంబశివరావు కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని ములుగు భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ అన్నారు. గురువారం మండలంలోని ముద్దులగూడెం గ్రామంలో సాంబశివరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. సాంబశివరావు కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చిన సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముందుండి ఆదుకుంటుందని భరోసా కల్పించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

జాతీయ స్థాయి యోగా క్రీడాకారుడు ప్రమోద్ మరణం బాధాకరమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పారునందుల ప్రమోద్ మానసిక కారణాలతో ఇటీవలే మరణించారని గుర్తుచేశారు. విషయం తెలుసున్న తస్లీమా గురువారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రీడలలో ప్రతిభ కనబరిచే మంచి క్రీడాకారున్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించారు.

ప్రజలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర లో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బిసి సెల్, మైనారిటీ సెల్ నాయకులకు, మహిళ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, ఎంపీటీసీలకు, సర్పంచ్ లకు టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేసేందుకు శ్రమించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసే రాబోవు ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, ఎంపీటీసీ ఎండీ జాకీర్, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు బొనగిరి యాకస్వామి, పాలకుర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, దేవరుప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య, పాలకుర్తి మండల బిసి సెల్ అధ్యక్షులు ఐలేష్, దేవరుప్పుల మండల ఎస్టీ అధ్యక్షులు సజ్జన నాయక్, దేవరుప్పుల మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షబ్బీర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు కొండ శ్రీను,మండల నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్పు బీజేపీతోనే సాధ్యం : సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గపు మార్పు బిజెపితోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాచారం, ఆన్ సాన్ పల్లి, రుద్రారం, శబాష్ నగర్, ఎడ్ల పల్లి, కొండంపెట్, కొయ్యూర్ గ్రామాల్లో సునీల్ రెడ్డి ప్రజాచైతన్య యాత్ర 8వరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడకు రోడ్ షో నిర్వహించారు. తాడిచెర్లలో ఓసిపి ప్రాజెక్టులో ఎంత మందికి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించారు? ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయంగా డబ్బులు చేలించలేదు, ఆర్ అండ్ ఆర్ పూర్తి స్థాయి లో కల్పించి మల్హర్ రావ్ మండల ప్రజలను ఆదుకోవాలన్నారు. లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఎన్ని ఎకరాలకు పంట నీళ్లు ఇస్తున్నారన్నారు. ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు ఎం లాభం చేశారని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని మోస గించారన్నారు. బీజేపీ ఎంపీ సోయం బాబు రావ్ కాటారం లో పోడు భూముల సమస్యపై సభ పెడితే బీఆర్ఎస్‌లో చలనం వచ్చి అధికారులతో హడావిడి చేసి మళ్ళీ ఇప్పుడు పోడు భూముల ఊసే ఎత్తడం లేదన్నారు. జిల్లా అధ్యక్షులు కన్నం యుగదిశ్వర్ ,మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి,యాత్ర ప్రముఖ్ వెన్నం పల్లి పాపన్న , మండల అధ్యక్షులు మల్కామోహన్ రావ్, వివిధ మండల అధ్యక్షులు బొమ్మనభాస్కర్ రెడ్డి, సంపత్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐఎన్టియుసి జాతీయ సదస్సు

ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు రాజేందర్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 22,23 తేదీలలో ఢిల్లీలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు సింగరేణి కోల్మెన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలోని తర్కటోర స్టేడియంలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సుకు ఏఐసీసీ జాతియ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ, జాతీయ ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. సదస్సులో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని, భారతదేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను రద్దు చేయాలని, నూతన బొగ్గు గనులను ప్రభుత్వ సంస్థలకే అప్పగించాలని, సీఎం పిఎఫ్ వడ్డీరేటు పెంచాలని, బొగ్గు గని కార్మికులకు ఐటి మినహాయింపు ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించిన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పలు డిమాండ్ లతో పాటు మరిన్ని కార్మిక ప్రయోజనాల హక్కుల తీర్మానం ఈ సదస్సులో చేయబోతున్నారన్నారు. ఈ సదస్సుకు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ప్రాంతాలైన 11 ఏరియాల నుండి సుమారు 200 మంది ఐఎన్టీయూసీ నాయకులు ఢిల్లీకి వెళ్ళనున్నారని భూపాలపల్లి ప్రాంతం నుండి 20 మంది ఐఎన్టీయూసీ ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మడూగురి నాగేశ్వరరావు

నవతెలంగాణ - ములుగు

ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మడూగురి నాగేశ్వర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులు గురువారం హాజరై ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ములుగు జిల్లా జేఏసీ ని ఎన్నుకొన్నారు. ఎన్నికల పరిశీలకులు గా టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొదేం కష్ణ ప్రసాద్ వ్యవహరించారు. జిల్లా కన్వీనర్‌గా మడుగురి నాగేశ్వరరావు, గౌరవ సలహాదారుగా పోదెం కష్ణ ప్రసాద్,జాయింట్ కన్వీనర్ గా ఏళ్ళ మధు సూదన్(ఎస్టీయు జిల్లా అధ్యక్షులు),కో కన్వీనర్‌లుగా గుల్ల గట్టు సంజీవ(టిఈఏ జిల్లా అధ్యక్షులు),హట్కర్ సమ్మయ్య(టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు),సర్వర్ అహ్మద్(టిటియు జిల్లా అధ్యక్షులు), సైతం శ్రీనివాస్ రెడ్డి(టిపియుఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ), జనగాం బాబురావు(ఎస్సిఎస్టియుఎస్టిఎస్ జిల్లా అధ్యక్షులు),మంకిడి రవి(ఏఈడబ్ల్యూసిఎ జిల్లా అధ్యక్షులు), కొర్ర రాజన్న (టియుటిఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ), కోటయ్య(టిడబ్ల్యూటియు జిల్లా అధ్యక్షులు),పాడియా కుమార్ (సిఆర్పియు జిల్లా అధ్యక్షులు),మక్బూల్ పాషా(ఎంఈఎస్ఏ జిల్లా జనరల్ సెక్రెటరీ),కో కన్వీనర్, మీడియా ఇన్చార్జి గా అన్నవరం రవికాంత్(సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు),ఆర్థిక కార్యదర్శిగా శిరుప సతీష్ కుమార్(ఎటియు జిల్లా జనరల్ సెక్రెటరీ)ల నిఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుటియు రాష్ట్ర అధ్యక్షులు పొదేం కష్ణ ప్రసాద్,టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్,ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధు సూదన్, టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ , తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిఇఏ) జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, ఆదివాసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కిర్మాణి, టియుపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,సిపిఎస్ఈయు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వినాయక్, ఎంపియుఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు తొలగించాలి : రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల, కాపురం గ్రామాల శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ పట్టాలు పడిన వారిని తొలగించి, అర్హులైన రైతులకు ఆన్లైన్ పట్టాలు అందజేయాలని రైతులు తాండ్ర మార్కు, బండి సుధాకర్ తోపాటు పలువురు గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా కు వినపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు తాడిచెర్లలో 915, 92 నెంబర్లు, కాపురంలో 92, 586,574,578 సర్వే నెంబర్లలో మోకాపై భూములు లేని వారు దరనిలో అక్రమంగా పట్టాలు పొందారని, మోకాపై భూములు ఉన్న నిరుపేద రైతులకు మాత్రం దరనిలో పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద అందించే రైతుబంధు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా భూముల కొలతల అధికారులతో మోకాపై కొలతలు నిర్వహించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తూ ఆన్లైన్ పట్టాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలి అంత్యక్రియలు

శోక సముద్రంగా మారిన ఆదివాసి గ్రామాలు

పరామర్శించిన పలువురు నాయకులు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుంజ పగడయ్య భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుంజ (నాలి) జయమ్మ నిన్న ఉదయం రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వీరాపూర్ స్వగ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జయమ్మ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వీరాపూర్, దాని పరిసర ఆదివాసి గ్రామాలు మొత్తం శోకసముద్రంగా మారాయి. నివాసం నుంచి ఆమే పార్థివదేహానికి శవ యాత్ర, అంత్యక్రియలు నిర్వహించి పూర్తి చేశారు. జయమ్మ అంత్యక్రియల్లో క్లాస్ మెంట్లు, బంధువులు, స్నేహితులు, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పలువురు నాయకుల పరామర్శ

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నాలిజయమ్మ పార్థివదేవానికి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి, పూలమాలలు వేసిఅంత్యక్రియల్లో పాల్గొన్నారు. మంగపేట మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు ఎన్పీడీసీఎల్ ములుగు డీఈ పులుసం నాగేశ్వరరావు, రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్, తాడ్వాయి మండలం మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు విజయ దేవేందర్, సర్పంచులు ఇర్ప సునీల్ దొర, జాజ చంద్రం, అశ్విని సూర్యనారాయణ, కాటాపూర్ మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, నాయకులు పల్నాటి సత్యం, యానాల సిద్ధి రెడ్డి, గంట సాయి రెడ్డి, ఇందారపు లాలయ, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, అంత్యక్రియలో పాల్గొన్నారు. కాగా ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అదే గ్రామం వీరాపూర్ లో మతి చెందిన గుమ్మడి ముత్తయ్య తల్లి మతిచెందగా వారి కుటుంబాన్ని, కాటాపూర్ లో పల్నాటి ఎర్రలాలయ, కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానన్నారు.

ధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే చెల్లించాలి : ఆత్మకూరి స్వామి యాదవ్

నవతెలంగాణ-కాటారం

ఇటీవల ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులను రైతులకు వెంటనే వారి అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. సుమారు 45 రోజుల క్రితం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ఇప్పటివరకు మండలంలో ఏ ఒక్క రైతుకు చెల్లించలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా తాత్సారం చేయడం సరైనది కాదని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల వద్ద వడ్డీకి అప్పులు చేసి పండించిన పంటకు మధు ధర ఇవ్వకపోయినా, కనీసం తీసుకున్న ధాన్యానికి ఆయన సొమ్ములు కూడా సకాలంలో చెల్లించకపోతే రైతులు ఇలా బతకాలని ప్రశ్నించారు. గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలులో అనేక అవకతవతలు జరుగుతున్నాయని వెంటనే సరి చేయాలన్నారు. తాలు పేరుతో నిర్వాహకులు రైతులకు చెప్పకుండానే ధాన్యాన్ని కట్ చేస్తున్నారని దీన్ని వెంటనే అరికట్టాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల భారీ ఎత్తున పంట నష్టపరిహారం జరిగిందని నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రైతులకు సొమ్ములు చెల్లించాలని అన్నారు.